## యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలి: కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న కిషన్‌రెడ్డి, గౌతమ్‌రావు తదితరులు

హైదరాబాద్,మే 12,ప్రభాతవార్త: జూన్ 21న నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోవత్సవంలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలని కేంద్ర పర్యాటక ,సాంస్కృతిక ,ఈశాన్యరాష్ట్రాల మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. ఈమేరకు శుక్రవారం నగర బిజెపి కార్యాలయంలో బూత్ అధ్యక్షులు ముఖ్యనాయకుల సమావేశం నిర్వహించారు. దీనికి ముఖ్యఅతిధులుగా కిషణ్‌రెడ్డి, డా.కె.లక్ష్మణ్‌లు హాజరయ్యారు. ఈసందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ యోగా ద్వారా భారతదేశ కీర్తిని,సాంస్కృతిని ప్రపంచానికి మరోసారి చాటడం జరిగిందన్నారు. ఓబిసి మోర్చా జాతీయ అధ్యక్షులు డా.కె లక్ష్మణ్ మాట్లాడుతూ అంబర్‌పేట్ నియోజకవర్గంలో పార్టీ ఒకబలమైన శక్తిగా అవతరించిందని పార్టీని మరింత విస్తరించడం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈసమావేశంలో గద్వాల జిల్లా ఇంచార్జ్ వెంకట్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు పాపారావు, ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్, కార్పొరేటర్లు అమృత, పద్మ వెంకట్‌రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ శ్యామ్‌రాజ్, నాయకులు వనం రమేష్, బుచ్చిరెడ్డి, ఆనంద్‌గౌడ్, రమేష్ యాదవ్, అజయ్, యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.




హైదరాబాద్ వార్త


# నోటీసులు ఇవ్వకుండా.. ఎలా కూలుస్తారు?

**రూ.10.లక్షలు ఇవ్వనందుకే కూల్చారు : బాధితులు**

## చిత్రపురి కాలనీలో అక్రమ నిర్మాణాలు కూల్చివేత

**ముందస్తు నోటీసులివ్వకుండా ఎలా కూలుస్తారని వాగ్వాదం చేసిన బాధితులు**

**16 ఇళ్లను కూల్చిన అధికారులు**

**తీవ్ర ఉద్రిక్తత మధ్య సాగిన కూల్చివేతల పర్వం**

నార్సింగి, మే 12 ప్రభాతవార్త : మణికొండ మున్సిపాలిటీ చిత్రపురి కాలనీలో శుక్రవారం చేపట్టిన అక్రమ నిర్మాణాల కూల్చివేతల పర్వం తీవ్ర ఉద్రిక్తతల నడుమ కొనసాగింది. భారీ పోలీసుల బందోబస్తు మధ్య స్థానికుల వాగ్వాదాల మధ్య ఈ కూల్చివేతలు జరిగాయి. ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా అధికారులు ఏకపక్షంగా కూల్చివేతలు చేస్తున్నారని, రూపాయి రూపాయి కూడబెట్టి కట్టుకున్నామని, ఇక మాకు ఆత్మహత్యలే శరణ్యమని బాధిత ప్రజలు కన్నీరుమున్నీరయ్యారు. ఇంటి రూ.10.లక్షలు అధికారులు డిమాండ్ చేశారని, తాము అన్ని డబ్బులు ఇవ్వలేమని చెప్పడంతో కక్షగట్టి మా ఇళ్లను నేలమట్టం చేశారని స్థానికులు ఆరోపించారు. మణికొండ మున్సిపల్ కమీషనర్, టీపీఓలే ఈ కూల్చివేతలకు ప్రధాన కారణమని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు అడిగినంత డబ్బులు ఇచ్చి ఉంటే మా భవనాలన్నీ సక్రమమయ్యేవని, అవి ఇవ్వనందుకే అక్రమమని కూలుస్తున్నారంటూ మహిళలు శాపనార్థాలు పెట్టారు. మణికొండలో వందలాది అక్రమ భవనాలున్నా ఎందుకు కూల్చడం లేదని ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాలు జరిగితేనే అధికారులకు డబ్బులు వస్తాయని, డబ్బులు ఇచ్చిన వారికి చట్టంలోని లొసుగులు అన్నింటిని అధికారులే అక్రమ నిర్మాణందారులకు చెబుతారని చిత్రపురి కాలనీ వాసులు ఆరోపించారు. మున్సిపల్ శాఖలో అంతా అవినీతే రాజ్యమేలుతుందని, ఈ శాఖను ప్రక్షాళన చేయాలని, ఈ శాఖలో పని చేస్తున్న అధికారులు ఉద్యోగాల్లో చేరినప్పుడు ఎన్ని ఆస్థులున్నాయి? ఇప్పుడు ఎన్ని ఆస్థులున్నాయో? అవి ఎక్కడి నుంచి వచ్చాయో? ఐటీ, ఈడీ అధికారులు రంగంలోకి దిగి నిగ్గు తేల్చాలని బాధిత ప్రజలు డిమాండ్ చేశారు. స్థానిక ప్రజలు కూల్చివేతలను అడ్డుకోవాలని శత విధాలా ప్రయత్నించినా అధికారులు వెనక్కి తగ్గకుండా జేసీబీల సహాయంతో కూల్చివేతలు చేయించారు. తాము హెచ్‌ఎండిఏలో దరఖాస్తు చేసుకున్నామని, వచ్చే వారంలో అనుమతులు వస్తాయని, అంత వరకు అవకాశం ఇవ్వాలని, కూల్చివేతలు ఆపాలని ఎంత వేడుకున్నా అధికారులు కనికరించలేదని బాధిత ప్రజలు కన్నీళ్ళ పర్యాంతమయ్యారు. మొత్తంమ్మీద అధికారులు అనుకున్న మేరకు కూల్చివేతలు చేయించి వెళ్లిపోయారు.



కూల్చివేతలు ఆపాలని అధికారులతో వాగ్వాదం చేస్తున్న బాధితులు

**ఒకరిద్దరి అత్యుత్సాహంతోనే సభ్యులకు నష్టం జరిగింది : అనిల్ వల్లభనేని**

చిత్రపురి కాలనీలో జరిగిన కూల్చివేతలపై కాలనీ అధ్యక్షులు అనిల్ వల్లభనేని స్పందిస్తూ మా కాలనీలో ఉంటున్న ఒకరిద్దరి అత్యుత్సాహం వల్లనే 225.మంది సభ్యులకు నష్టం జరిగిందని తెలిపారు. మా కాలనీలో గత కమిటీ హయాంలోనే 2016లో 6 వరుసల్లో ఇళ్లు నిర్మించడం జరిగిందన్నారు. చట్ట ప్రకారం ఇంటి నిర్మాణానికి హెచ్‌ఎండిఏకు మా సభ్యులంతా దరఖాస్తు చేశారని, వీలైనంత త్వరగా అనుమతులు వచ్చేలా మావంతు కృషి చేస్తామన్నారు. అధికారులు మాకు ముందు గానే నోటీసులు ఇచ్చారని, డబ్బులు డిమాండ్ చేశారన్నది అవాస్తవమని, ఇలాంటి తప్పుడు ఆరోపణల వల్లనే ఇప్పుడు మా సభ్యులకు నష్టం వాటిల్లిందన్నారు. చట్టానికి అందరం సమానమేనని, చట్టాన్ని మా సభ్యులం తా గౌరవిస్తారని, ఇక ముందు ఎలాంటి నష్టం జరుగకుండా జాగ్రత్త పడుతామని అధ్యక్షులు అనిల్ వల్లభనేని స్పష్టం చేశారు.

**కమిషనర్ వివరణ..** మణికొండ మున్సిపల్ చిత్రపురి కాలనీలో జరిగిన కూల్చివేతలపై కమిషనర్ ఫల్గుణ్ కుమార్‌ను వివరణ అడిగితే అనుమతులు లేని నిర్మాణాలు మాత్రమే కూల్చివేశామని వివరించారు. మొత్తం చిత్రపురి కాలనీలో 225 ఇళ్లకు అనుమతి లేదని, అందరికి నిర్మాణాలు ఆపి, అనుముతులు పొందాలని నోటీసులు ఇవ్వడం జరిగిందన్నారు. అయినా వారు పెడ చెవిన పెట్టి ఏకబిగిన నిర్మాణాలు జరుపడంతోనే తాము పోలీసు బందోబస్తుతో అక్కడికి వెళ్లి 16.నిర్మాణాలను కూల్చడం జరిగిందన్నారు. మిగితా వారంతా త్వరగా అనుమతులు తీసుకొని వస్తామని కోరడంతో అవకాశం ఇచ్చామని, తామిచ్చిన గడువులోపు అనుమతులు పొందకపోతే తిరిగి చట్ట పరిధిలో చర్యలు తీసుకుంటామని కమిషనర్ ఫల్గుణ్‌కుమార్ స్పష్టం చేశారు.

## ప్రాణమంటే లెక్కేలేదు!

**గ్రేటర్‌లో వరుసగా హత్యలు, ఆత్మహత్యలు**

**మానవీయ విలువలకు తిలోదకాలు**

**సమిధలవుతున్న మహిళలు, చిన్నారులు**

**హత్యలకు దారితీస్తున్న ఆస్తుల గొడవలు.. వివాహేతర సంబంధాలు**



హైదరాబాద్, మే 12,ప్రభాతవార్త: క్షణికావేశంలో మృగమవుతున్న మనిషి. బంధాలను మరిచి యముడవుతున్నాడు. నా అన్నవాళ్లనే నరికి చంపేస్తున్నాడు. ఓ చోట భార్యపిల్లలు, మరోచోట అమ్మాయి, మూఢనమ్మకాలతో బాలున్ని హత మార్చిన ఘటనలు ఇటీవల భాగ్యనగరంలో కలకం సృష్టిస్తున్నాయి. స్వార్థంతో, క్షణికావేశంతో జరుగుతున్న హత్యలు, ఆత్మహత్యలు.. వందల ఏళ్లనాటి మానవీయ విలువల నిర్మాణాన్ని కూల్చేస్తున్నాయి. అనుమానాలు, భూతగాదాలు, ఆస్తుల పంపకాలు ఇలా కారణం ఏదైనా ప్రాణాలు తీయడానికి వెనకాడటం లేదు. హత్య తరువాత జరిగే పరిణామాలను పట్టించుకోని దండగులు బాధిత కుటుంబాల్లో తీరని దు:ఖాన్ని మిగిలిస్తున్నారు. తమ లాంటి కుటుంబమే వారిది అనే అలోచన వారికి గుర్తురావడం లేదు. కోపంతో నిండు ప్రాణాన్ని బలి తీసుకుని ఆతర్వాత జైలు ఊసలు లెక్కపెడుతున్నారు. తాజాగా శుక్రవారం వనస్థలిపురం పరిధిలో ఓభర్త తన భార్యను గొంతు కోసి దారుణంగా హత్య చేశాడు. ఎస్పీఎఫ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న కుంచం రాజ్‌కుమార్ భార్యశోభ, ఇద్దరు కుమారులతో కలిసి గత రెండేళ్లుగా వనస్థలిపురంలోని గౌతమినగర్‌లో అద్దెకు ఉంటున్నారు. గతకొన్నిరోజులుగా భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతున్నాయి. ఈక్రమంలో రెండు రోజుల క్రితం ఏదోవిషయంలో దంపతులిద్దరు తీవ్ర ఆస్థాయిలో గొడవపడ్డారు. ఈవిషయం కుటుంబ పెద్దలవరకు వెళ్లడంతో వారి మధ్య సయోధ్య కుదిర్చేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఈక్రమంలో శుక్రవారం ఉదయం రాజ్‌కుమార్,శోభ మధ్య తీవ్ర వాగ్వాదం చోటు చేసుకుంది. ఆగ్రహంతో ఉన్న రాజ్‌కుమార్ భార్యపై చేయి చేసుకున్నాడు. ఆమె అతని నుంచి తప్పించుకునేందుకు పైఅంతస్తు నుంచి కిందకు పరిగెత్తింది. రాజ్‌కుమార్ కత్తితో ఆమెను వెంబడించి గొతు కోసి దారుణంగా హత్య చేశాడు.అనంతరం పై అంతస్తు నుంచి కిందకుపడేశాడు.

**రియల్ ఎస్టేట్ వ్యాపారి హత్య..** ఓ రియల్ ఎస్టేట్ వ్యాపారి దారుణ హత్య గురువారం రాత్రి నగరశివార్లలో చోటు చేసుకుంది. రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆశప్ప ఆలియాస్ అశోక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు దారుణంగా హత్య చేశారు. కత్తులు, ఇనుపరాడ్లతో దాడి చేసినట్లు చంపినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. రెండేళ్ల క్రితం కూడా మృతుడి మీద హత్యాయత్నం జరిగింది. ఆశప్ప నారాయణపేట్ నుంచి వచ్చి హైదరాబాద్ శివారులోని రాంపల్లి టిపిఎస్ కాలనీలో ఆశోక్‌గా పేరు మార్చుకుని ఉంటుంన్నాడు. ఆశప్ప హత్యకు పాతకక్షలే కారణమని పోలీసులు అనుమానిస్తున్నారు.

**రూ.10వేల కోసం ఘర్షణ.. హత్య**

ఇటీవల హైకోర్టు వద్ద ఓయువకుడి హత్య కలకలం రేపింది. హైకోర్టు గేట్‌నెంబర్ 6వద్ద అందరూ చూస్తుండగానే ఓవ్యక్తిని మరోవ్యక్తి కత్తితో పొడిచాడు. దీంతోఆవ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. వీరి మధ్య రూ.10వేల కోసం ఘర్షణ నెలకొనగా..మాటమాట పెరిగి నడిరోడ్డుపైనే దాడిచేయగా అక్కడికక్కడే మృతి చెందాడు. అలాగే మియాపూర్ బస్టాండ్‌లో పట్టపగలే దారుణ హత్య స్థానికులను ఉలిక్కిపడేలా చేసింది. బస్టాండ్‌లో ఉన్న వ్యక్తిపై కొంతమంది దుండగులు కత్తులతో విచక్షణారహితంగా దాడి చేశారు. ఈఘటనలో తీవ్ర గాయాలపాలైన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.

## నార్సింగిలో కుష్టు, బోధకాలు సెంటర్ ప్రారంభం



నార్సింగి ఆరోగ్య కేంద్రంలో రెఫరల్ సెంటర్‌ను ప్రారంభిస్తున్న జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్‌బాబు తదితరులు

నార్సింగి, మే 12 ప్రభాతవార్త : గండిపేట మండలంలోని నార్సింగి ప్రభుత్వ ఆసుపత్రిలో శుక్రవారం కుష్టు, బోధకాలు వ్యాధులకు వైద్యంను అందించే రెఫరల్ సెంటర్‌ను జాయింట్ డైరెక్టర్ డాక్టర్ జాన్‌బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇక నుంచి నార్సింగి ఆసుపత్రిలో కుష్టు, బోధకాలు వ్యాధిగ్రస్థులకు వైద్యం అందుతుందని, ఈ సేవలను స్థానికులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఫిజియో థెరఫీ, పాదరక్షలు, మందులు లెప్రసీ సొసైటీ వారే ఉచితంగా అందిస్తారని తెలిపారు. కుష్టు వ్యాధి వచ్చిన వారు ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటే వ్యాధి తీవ్రతను అరికట్ట వచ్చో, సకాలంలో వైద్యంను తీసుకుంటే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి వెంకటేశ్వరరావ్, జిల్లా లెప్రసీ అధికారి డాక్టర్ వై.అరుణ, డిప్యూటీ డిఎంఅండ్‌హెచ్ఓ డాక్టర్ సృజన, కామేశ్వరరావ్ ప్రాజెక్ట్ అధికారి, మండల వైద్యాధికారి డాక్టర్ పద్మ, బాబురావ్, రవీందర్‌రెడ్డి, హెచ్‌ఇఓ శ్రీనివాస్, ఆరోగ్య శాఖ సిబ్బంది, ఆశాలు పాల్గొన్నారు.

**పేదలు ఆత్మగౌరవంతో బతకాలని**

## డబుల్ బెడ్‌రూం ఇండ్లు కెసిఆర్ నిర్మిస్తున్నాడు

**మంత్రులు మహమూద్‌అలీ, తలసానిశ్రీనివాస్ యాదవ్**



మురళీధర్ బాగ్‌లో డబుల్‌బెడ్‌రూమ్ ఇండ్లను ప్రారంభిస్తున్న మంత్రులు మహమ్మద్‌అలీ,తలసానిశ్రీనివాస్‌యాదవ్‌లు

గోషామహల్, మే 12 ప్రభాతవార్త: పేద ప్రజలు ఆత్మగౌరవంతో బతకాలని రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ రాష్ట్రంలో లక్ష డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను పేదలకు ఉచితంగా నిర్మించి ఇవ్వడం జరుగుతుందని తెలంగాణ మంత్రులు మహమ్ముద్‌అలీ, తలసానిశ్రీనివాస్ యాదవ్‌లు వెల్లడించారు.శుక్రవారం జాంబాగ్ డివిజన్ పరిధిలోని మురళీధర్‌బాగ్‌లో దాదాపు 10కోట్ల వ్యయంతో నిర్మించిన 120 డబుల్‌బెడ్ రూం ఇళ్ల భవన సముదాయాన్ని స్థానిక శాసనసభ్యులు టి.రాజాసింగ్,ఎమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్‌రావు,కార్పొరేటర్లు రాకేష్‌జైస్వాల్,గోషామహల్ నియోజకవర్గం బిఆర్‌ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్,మాజీ శాసనసభ్యులు ప్రేమ్‌సింగ్‌రాథోడ్‌లతో కలిసి మంత్రులు మహముద్‌లీ, తలసాని శ్రీనివాస్‌యాదవ్ ప్రారంభించారు.అనంతరం లబ్ధిదారులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజలు ఆత్మగౌరవంతో బతకాలని రాష్ట్రంలో లక్ష డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను పేదలకు చితంగా నిర్మించి ఇవ్వడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా మురళీధర్ బాగ్ బస్తీలో 10కోట్లతో 120 ఇళ్లను మూడు బ్లాకలలో నిర్మించి లిఫ్ట్ సౌకర్యంతోపాటు మూళిక సదుపాయాలైన అంతర్గత రోడ్డు, డ్రైనేజీ,త్రాగునీరు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు. ఈ డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లు పేదవారికి ఎంతో మేలు చేస్తుందన్నారు.అక్కడ నిర్మించిన డబుల్‌బెడ్ రూమ్ ఇళ్లను అన్ని సదుపాయాలతో కార్పొరేట్ స్థాయిలో నిర్మించి ఇవ్వడం జరిగిందన్నారు.అంతేకాకుండా ఇక్కడ ఉన్న పేదవారికి పది మడిగెలను ఏర్పాటు చేశామన్నారు. మడిగెల ద్వారా వచ్చే ఆదాయంతో మెయిటెన్స్ ఉపయోగించడం జరుగుతుందన్నారు. ఒక్కొక్క డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల ఖరీదు 8లక్షలు ఖర్చు చేసిందన్నారు.జియాగూడ, కట్టెలమండి ప్రాంతాలల్లో కూడా డబుల్‌బెడ్ రూమ్ ఇండ్లను నిర్మించి ఇచ్చినట్లు గుర్తు చేశారు. ఈ డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను అమ్మితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. తమ పిల్లలను చదివించుకోవాలన్నారు.ప్రభుత్వం వృద్ధులకు, వితంతు, ఒంటరి మహిళలకు 2వేల పించను, వికలాంగులకు 3వేలఫించను,కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ ద్వారా లక్ష రూపాయలను అందచేయడం జరుగుతుందన్నారు.హోంశాఖ మంత్రి మహమ్ముద్‌అలీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత పేదవారికి ఏన్నో సంక్షేమ పథకాలు అందించడం జరిగిందన్నారు.విద్యుత్ నిరంతరాయంగా అందించడం ద్వారా పరిశ్రమలు,పవర్ హాలిడేస్ లేకుండా పని చేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ నాయకులు ఆర్వీమహేందర్‌కుమార్, ఎం.ఆనంద్‌కుమార్ గౌడ్, గడ్డం ఆశీష్‌కుమార్‌యాదవ్, పరమేశ్వరిసింగ్, పూజావ్యాస్,శీలం సర్వసతి,జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్,జోనల్‌కమీషనర్ రవికిరణ్,ఎస్‌ఇలు సురేష్, విద్యాసాగర్,ఇ.ఇ వెంకటరాజు తదితరులు పాల్గొన్నారు.



నిమ్స్‌లో ర్యాలీగా వస్తున్న కాంట్రాక్టు కార్మికులు

## నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికుల ర్యాలీ

**డిమాండ్లు పరిష్కరించాలని నిరసన**

హైదరాబాద్, మే 12,ప్రభాతవార్త: నిమ్స్ కాంట్రాక్ట్ కార్మికులకు గతంలో నిమ్స్ యాజమాన్యం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సిఐటియు తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి జె.వెంకటేష్ డిమాండ్ చేశారు. ఈమేరకు శుక్రవారం నిమ్స్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షులు ఎం.వెంకటేష్ ఆధ్వర్యంలో నిమ్స్ హాస్పత్రిలోని ఆంధ్రబ్యాంక్ నుంచి బంజారాహిల్స్ మెయిన్‌గేట్ మీదుగా పంజాగుట్ట మెయిన్ గేట్ వద్ద ఉన్న రీలే నిరాహార దీక్ష శిభిరం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా నల్లజెండాలు, బ్యాడ్జీలు ధరించి ప్రదర్శన నిర్వహించారు. ఈసందర్భంగా వెంకటేష్ మాట్లాడుతూ నిమ్స్ ఆసుపత్రిలో పనిచేస్తున్న కార్మికులకు సమానపనికి సమాన వేతనం ఇవ్వాలని కనీస వేతనం 26000 ఇవ్వాలన్నారు. కాంట్రాక్టు కార్మికులను రెగ్యూలరైజ్ చేయాలని రిటైర్డ్ అయిన కార్మికులకు ఉచితంగా వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.

## గుర్తుతెలియని వ్యక్తుల చేతిలో వ్యక్తి దారుణ హత్య



హత్యకు గురైన సాయికిరణ్

పేట్‌బషీరాబాద్, మే12 ప్రభాతవార్త: కొందరు గుర్తుతెలియని వ్యక్తులు ఒక వ్యక్తిపై దాడి చేసి హతమార్చిన సంఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఒక గుర్తుతెలియని వ్యక్తి మృతదేహం జీడిమెట్ల పైపులైన్ రోడ్డులోని మయూరి బార్ వెనుక ప్రాంతంలో ఉన్నట్లు స్థానికులు 100కు డయల్ చేసి పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహం వద్ద లభించిన ఆధారాల మేరకు జీడిమెట్ల అయోధ్యనగర్‌కు చెందిన రామకృష్ణ కుమారుడు సాయి కిరణ్(23)గా గుర్తించారు. లభించిన ఆధారాల మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు.

## సికింద్రాబాద్ కోర్టుకు హాజరైన మంద క్రిష్ణ మాదిగ



సికింద్రాబాద్ కోర్టుకు హాజరైన మందక్రిష్ణ మాదిగ తదితరులు

కంటోన్మెంట్, మే 12 ప్రభాతవార్త: ఎస్సీ వర్గీకరణ ఉద్యమంలో అసువులు బాసిన ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా నాయకురాలు భారతి మాదిగ 2017లో మరణించింది. ఆమె సంస్మరణ సభను మట్‌పోర్ట్ ప్లే గ్రౌండ్‌లో శాంతి యుతంగా సభను నిర్వహించగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందక్రిష్ణ మాదిగతో పాటు మరో 25 మందిపై పోలీసులు అక్రమ కేసులు బనాయించి జైలుకు పంపారు. ఈ కేసు విషయంపై శుక్రవారం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందక్రిష్ణ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు రాగటి సత్యం మాదిగ, ఇటుక శ్రీ కిషన్ మాదిగ, విజయరావ్ మాదిగ, నరేందర్ మాదిగ, అజిత్ కళ్యాణ్, వి.ఎస్.రాజు, కాంపాల్లి శ్రీకాంత్, రాఖేష్ మాదిగలతో పాటు సికింద్రాబాద్ కోర్టు న్యాయవాదులు పాల్గొన్నారు.

## మ్యాన్‌హోల్ మూతలు తెరిచే ఉంటున్నా.. పట్టించుకోరా..

**మ్యాన్‌హోల్ ప్రమాదం నుంచి కాపాడాలని స్థానికుల వినతి**



దూలపల్లిలో ప్రమాదకరంగా మ్యాన్‌హోల్

కొంపల్లి, మే 12 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ పరిధిలో మ్యాన్‌హోల్స్‌పై మూతలు తెరచి ఉండడంతో స్థానికులు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. వరదనీటిని వంళ్లించడానికి దూలపల్లిలోని పలు కాలనీల్లో డ్రైనేజీ మ్యాన్‌హోల్స్ మూతలు తెరచిన మున్సిపల్ సిబ్బంది అలాగే వదలివేయడంతో ఎప్పుడు ఏ ప్రమాదం సంభవిస్తుందోనని వాహనదారులు, స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. రోజు ఉదయం కాలనీలు, రహదారులు శుభ్ర పరిచే పారిశుద్ధ్య కార్మికులకు సమస్యను వివరించినా పట్టించుకోవడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని స్థానికులు కోరుతున్నారు.

## ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కృషి

**డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్**



లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేస్తున్న డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్

సికింద్రాబాద్, మే 12 ప్రభాత వార్త : కల్యాణలక్ష్మీ, శాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సీతాఫల్‌మండిలోని క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యాక్రమంలో అందజేశారు. బీఆర్‌ఎస్ యువనేత కిషోర్‌కుమార్, నేతలు కంది నారాయణ, రాజేష్, పాకసాయి,ఇతర నేతలు పాల్గొన్న ఈ కార్యాక్రమంలో డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ మాట్లాడుతూ సికింద్రాబాద్ అసెంబ్లీ నియోజకవర్గంలో పేద, మధ్య తరగతులకు చెందిన ప్రజలు అధికంగా ఉన్నారని, వారి సంక్షేమానికి మరింత కృషి చేసేందుకు ప్రయత్నిస్తున్నామని తెలిపారు. లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా అన్ని రకాలుగా ఏర్పాట్లు జరిపామన్నారు. పథకాలు పొందగోరేవారు నేరుగా కార్యాలయంలో సంప్రదించాలని సూచించారు. దళారులను ఆశ్రయించడం వల్ల లబ్ధిదారులు కమిషన్ రూపంలో నష్టపోతున్నారని, నివారణ చర్యలు చేపట్టినట్లు చెప్పారు. బౌద్ధనగర్ డివిజన్‌కు రూ. 25లక్షలతో 25 మందికి చెక్కులను అందజేశారు.

## మాజీ ఎమ్మెల్యే కుటుంబాన్ని పరామర్శించిన విజయశాంతి



ఎన్వీఎస్ఎస్ ఇతర నేతలతో కలిసి మాట్లాడుతున్న విజయశాంతి

తార్నాక, మే 12 ప్రభాతవార్త: ఉప్పల్ మాజీ ఎమ్మెల్యే ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ కుటుంబాన్ని శుక్రవారం బీజేపీ నాయకురాలు, సినీనటీ విజయశాంతి రామంతాపూర్‌లోని ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. ఇటీల ఎన్వీఎస్ఎస్ ప్రభాకర్ తండ్రి మురళీధర్‌రావు మరణించడంతో వారికుటుంబాన్ని విజయశాంతి కలిశారు. ఈ కార్యక్రమంలో రామంతాపూర్ కార్పోరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ గొరిగే కృష్ణ, డివిజన్ అద్యక్షులు బండారు వెంకటరావు, ఉప్పల్ డివిజన్ అధ్యక్షులు రెడ్డిగారి దేవిరెడ్డితో పాటు పలువురు పాల్గొన్నారు.

## ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో జీపీ భవనానికి శంకుస్థాపన

ఘట్‌కేసర్, మే 12, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మండలం మర్రిపల్లిగూడలో శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయ భవనానికి మేడ్చల్ జిల్లా పరిషత్ చైర్మన్ మలిపెద్ది శరత్‌చంద్రారెడ్డి, ఘట్‌కేసర్ ఎంపిపి ఏనుగు సుదర్శన్‌రెడ్డిలు శంకుస్థాపన చేశారు. మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మర్రిపల్లిగూడలో నూతన గ్రామపంచాయతీ కార్యాలయ భవనం నిర్మించేందుకు ప్రజాప్రతినిధులు కొబ్బరికాయలు కొట్టి భూమిపూజ చేశారు. మర్రిపల్లిగూడ గ్రామం ఎదులాబాద్ గ్రామపంచాయతీ నుంచి విడిపోయి ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పడగా ఎస్‌సీ కమ్యూనిటీ భవనంలో గ్రామపంచాయతీ కార్యాలయం నిర్వహిస్తున్నారు. జీపీకి నూతన భవనం నిర్మించాలని ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి ప్రతిపాదన పంపడంతో ఎన్ఆర్ఈజీఎస్ నుంచి రూ.20లక్షలు కేటాయించారు. ఈమేరకు గ్రామంలోని మామిడిగుట్ట వద్ద ఉన్న ఖాళీస్థలంలో గ్రామపంచాయతీ కార్యాలయ భవనం నిర్మించేందుకు భూమిపూజ చేశారు.

## కంటోన్మెంట్‌లో మౌలిక సదుపాయాలు మెరుగుపర్చాలి : శ్రీగణేష్


కంటోన్మెంట్‌లో ప్రజా సమస్యల పరిష్కారానికి సిఈఓ మధుకర్ నాయక్‌కు విజ్ఞప్తి చేస్తున్న బిఆర్ఎస్ నేత శ్రీగణేష్

కంటోన్మెంట్, మే 12 ప్రభాతవార్త: కంటోన్మెంట్ బోర్డు పరిధిలోని వివిధ వార్డులలో నెలకొన్న రోడ్లు,డ్రైనేజీ, మంచినీరు వంటి మౌళిక సదుపాయాల పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకోవాలని బిఆర్ఎస్ నాయకుడు ఎన్.శ్రీగణేష్ సిఈఓ మధుకర్ నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో శ్రీగణే ష్ మాట్లాడుతూ 2వ వార్డులోని రసూల్‌పురా, ఇందిరమ్మ నగర్, అన్నా నగర్ ప్రాంతాల్లో రోడ్లు,డ్రైనేజీ, మంచినీరు వంటి సమస్యలు తీవ్రంగా ఉన్నాయని, అదే విధంగా నాలాల పూడికతీయడంతో పాటు రిటెనింగ్ వాల్ ఏర్పాటు చేయాలని సిఈఓ దృష్టికి తెచ్చారు. **బోర్డు అధికారులు కొందరికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తున్నారు..** కంటోన్మెంట్ బోర్డులోని వివిధ విభాగాల్లో పనిచేస్తున్న అధికారులు కొందరు పైరవీలు చేసే నాయకులు, మాజీ బోర్డు సభ్యులు చెప్పే వారికి మాత్రమే ప్రాధాన్యత ఇస్తూ పనులు చేస్తున్నారని సిఈఓ దృష్టి తెచ్చారు. బాధ్యత గల అధికారులు ప్రతి సిటిజన్ ఫిర్యాదు చేసిన, విజ్ఞప్తి చేసిన వాటి పరిష్కారానికి అధికారులు కృషి చేయాలి స్న బాధ్యత ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఛీఫ్ ఇంజనీర్లు గోపాలక్రిష్ణదాస్, బాలక్రిష్ణ, బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## భూకబ్జాల్లో ఎమ్మెల్యే పాత్రపై విచారణ జరిపించాలి

**బీజేపి నాయకుల డిమాండ్**

జీడిమెట్ల, మే 12 ప్రభాతవార్త: కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రభుత్వ భూములన్ని ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు, ఎమ్మెల్యే కెపి వివేకానందల కనుసన్నల్లోనే కబ్జాలకు గురువుతున్నాయని మాజీ ఎమ్మెల్యే, బీజేపి రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలంగౌడ్ మండిపడ్డారు. ప్రభుత్వ భూముల్లో అక్రమ నిర్మాణాలు చేపడుతున్నా అడ్డుకోకుండా అక్రమ మార్కుల వద్ద ఒక్కొక్క నిర్మాణానికి రూ.3లక్షలు లంచం వసూలు చేసిన కుత్బుల్లాపూర్ మండల ఆర్ఐ పరమేశ్వర్‌రెడ్డిని జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.ప్ర భుత్వ అధికారులు తమ విధులను సక్రమంగా నిర్వహించకుండా అధికార పార్టీ నాయకులకు అనుకూలంగా వ్యవహారిస్తే ఏ అధికారికైన ఇలాంటి గతే పడుతుందన్నారు. గాజులరామారం గ్రామంలో 2500 అక్రమంగా నిర్మాణాలు చేపట్టిన కబ్జాదారులు వాటిని అమాయకులైన ప్రజలకు అంటగట్టి లక్షల్లో డబ్బులు వసూలు చేశారని, ఇప్పుడు ఆ నిర్మాణాలను కూల్చివేస్తే పేదలు చెల్లించిన డబ్బులను ఇప్పించి వారికి న్యాయం చేయాల్సిన భాధ్యత ఎమ్మెల్యే వివేకానంద్‌పై ఉందన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో జరుగుతున్న కబ్జాలలో ఎమ్మెల్యే వివేకానంద్ పాత్రపై హైకోర్టు సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. అలా జరగని పక్షంలో బీజేపి ఆధ్వర్యంలో నియోజకవర్గం అంతటా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు.

## నిలువ నీడలేని నిరుపేదల కుటాంబాలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం

**ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు**


మీడియాతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం

మూసాపేట, మే 12, ప్రభాతవార్త : నిలువ నీడలేని నిరుపేదల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ళ పథకంపై కూకట్‌పల్లి నియోజకవర్గంలోని మూసాపేట కార్యాలయం ఎదుట బిజెపి శ్రేణులు దొంగ దీక్ష చేస్తున్నారని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ అబద్దాలతో పబ్బం గడుపుకునే బిజెపి పార్టీ అధ్యక్షుడు బండి సంజయ్ కేంద్రం నుండి ఒక్క రూపాయి కూడా తీసుకురాలేదని, కేంద్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్‌ల కోసం అంజేసిన నిధులను దుర్వినియోగం చేశారని బండి సంజయ్ చేసిన ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. కేంద్ర ప్రభుత్వం డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తుంటే నిన్ను గెలిపించిన కరీంనగర్‌లో ఎంతమందికి డబుల్ బెడ్ రూమ్‌లు ఇచ్చారో చెప్పాలని అన్నారు. కేంద్రం తెలంగాన రాష్ట్రంలో డబుల్ బెడ్ రూం ఇళ్ళ కోసం నిధులు ఇచ్చి నట్లు లిఖితపూర్వకంగా నిరూపించగలరా అని బండి సంజయ్‌కి బహిరంగా సవాల్ విసిరారు. అబద్దపు మాటలతో ప్రజలను మోసం చేయడం తప్పా రాష్ట్ర ప్రజలకు బిజెపి పార్టీ చేసింది శూన్యమని అన్నారు.

## సిఎం సహాయ నిధితో పేదలకు పెద్ద ఆసుపత్రిలో వైద్యం

**ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్**


కోకాపేట్‌కు చెందిన కిష్టయ్యకు సీఎం సహాయ నిధి చెక్కును అందజేస్తున్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్

నార్సింగి, మే 12 ప్రభాతవార్త : సీఎం సహాయ నిధితో పేదలకు పెద్ద ఆసుపత్రులలో ఉచిత వైద్యం అందు తుందని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం గండిపేట మండలం కోకాపేట్‌కు చెందిన కిష్టయ్యకు రూ.11.వేల సీఎం సహాయ నిధిని స్థానిక కౌన్సిలర్ గంగిడి శివారెడ్డితో కలిసి ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ స్వరాష్ట్రంలో పేదలకు చాలా మేలు జరుగుతుందన్నారు. రైతు బంధు, రైతు భీమా, కేసీఆర్ కిట్లు, కళ్యాణలక్ష్మీ, ఆసరా పించన్లు, సీఎం సహాయ నిధి ఇలా అనేక సంక్షేమ పతకాలు సమర్ధవంతంగా అమలు చేయడం వలన పేదలు ఇబ్బందుల నుంచి సులువుగా బయట పడుతున్నారని తెలిపారు. సమైక్య పాలనలో సీఎం సహాయ నిధి ఏడాదికి ఒకరిద్దరికి మాత్రమే వచ్చేదని, ఇప్పుడు దరఖాస్తు చేసుకున్న ప్రతీ ఒక్కరికి అందించి పెద్ద పెద్ద రోగాలకు కార్పోరేట్ ఆసుపత్రుల్లో సైతం వైద్యంను అందించడం జరుగుతుందని వివరించారు. ఎల్లప్పుడు మన కోసం పని చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వంకు మరోమారు మనమంతా అండగా నిలిచి అధికారంను అప్పగించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్వనాథ్, శ్రీను, చంద్రయ్య పాల్గొన్నారు.

## జనహృదయ నేత నాయిని


నాయిని నర్సింహారెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పిస్తున్న వి.శ్రీనివాస్‌రెడ్డి

చిక్కడపల్లి, మే 12 ప్రభాతవార్త: తెలంగాణ ఉద్యమంలో మాజీ హోంమంత్రి నాయిని నరసింహ రెడ్డి పాత్ర మరువలేనిదని బిఆర్ ఎస్ రాష్ట్ర నేత, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ముషీరాబాద్ నియోజ కవర్గంలోని వివిధ డివిజన్‌లలో వివిఎస్‌టి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు, మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో మాజీ హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి జయంతి సభలు జరిగాయి. కార్యక్రమంలో నాయిని కుమారుడు దేవేందర్‌రెడ్డి, రామ్ నగర్ క్రాస్‌రోడ్స్ వద్ద బిఆర్ఎస్ నాయకులు రేషం మల్లేష్ ఆధ్వర్యంలో, లంబాడితండలో నవీన్‌నాయక్, కుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో సిరిగిరి శ్యామ్, సిరిగిరి కిరణ్, రాజుగౌడ్, బిక్షపతియాదవ్, వివిఎస్‌టి యూనియన్ నేత రవీందర్, అడిక్‌మెట్ మీసేవా వద్ద స్థానిక నేత నేతా శ్రీనివాస్ పర్వేజ్, గాంధీనగర్‌లో స్థానిక నేత పున్న సత్యనారాయణ ఆధ్వర్యంలో, కవాడీగూడలో స్థానిక నేత కల్వగోపి, రాములు, కిట్టు, శివ, మధు, బాలయ్య, ఉమేశ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. కార్మికుల కోసం అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. వివిఎస్టీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడిగా నాయిని నర్సింహారెడ్డి కార్మికులకు చేసిన మేలు వారి జీవితంలో మరిచిపోరని అన్నారు.

## అడ్డగుట్ట అభివృద్ధికి ప్రత్యేక దృష్టి : లింగాని ప్రసన్న


వెంకట్ నగర్‌లో రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తదితరులు

కంటోన్మెంట్, మే 12 ప్రభాతవార్త: అడ్డగుట్ట డివిజన్‌లోని వివిధ ప్రాంతాల్లో దశల వారికి అభివృద్ధి కార్య క్రమాలు చేపడుతున్నామని డివిజన్ కార్పొరేటర్ లింగాని ప్రసన్న శ్రీనివాస్ తెలిపారు. శుక్రవారం తుకారాంగేట్,వెంకట్ నగర్‌లలో లక్షలాది రూపాయల వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్డు పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా లింగాని మాట్లాడుతూ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్ సహాయ సహకారాలతో ప్రజల రాకపోకలు సజావుగా సాగేందుకు మెట్లదారి రోడ్లను కూడా ఏర్పాటు చేస్తున్నామన్నారు. అదే విధంగా రోడ్లు, డ్రైనేజీ, మంచి నీరు వంటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ డైరెక్టర్ లింగాని శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు నక్క మధు, వసంత, వడ్డెర ఎల్లయ్య, గౌస్, నర్సింహ్మా, మహ్మద్, దేవయ్య, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిభగల పేద విద్యార్థులకు ప్రోత్సాహం: ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్


విద్యార్థులను అభినందిస్తున్న అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, మే 12 ప్రభాతవార్త : ప్రతిభ గల పేద విద్యార్థులకు అన్ని విధాలుగా ప్రోత్సహం అందిస్తామని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ అన్నారు. శుక్రవారంగోల్నాకలోని తన కార్యాలయంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవ తరగతి ఫలితాల్లో అంబర్‌పేట విద్యార్థులు మంచి ర్యాంకులు సాధించారని పేర్కొన్నారు.విద్యార్థుల ఆసక్తి కనుగుణంగా వారిని చదివించేందుకు తల్లిదండ్రులు ఆసక్తి చూపించాలని కోరారు. గతం కంటే నేటి సమాజం విద్యాకు అధిక ప్రాముఖ్యత నిస్తోందన్నారు. కెసిఆర్ ప్రభుత్వం కూడా విద్య,వైద్య రంగానికి అధిక ప్రముఖ్యత నిస్తోందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో అంబర్‌పేట, బాపునగర్‌కు చెందిన ప్రగతి విద్యానికేతన్ స్కూల్ కరస్పాండెంట్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు


బిఆర్ఎస్ చేరిన వారికి కండువాలను కప్పుతున్న గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్

బేగంబజార్,మే 12ప్రభాతవార్త: తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలకు ఆకర్షితులైన బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నట్లు గోషామహల్ నియోజకవర్గం బిఆర్ఎస్ ఇన్‌చార్జ్ నందకిషోర్‌వ్యాస్ అన్నారు.ఈమేరకు దత్తాత్రేయనగర్ డివిజన్‌కు చెందిన బిజెపి సీనియర్ నాయకులు పంచ్‌కమిటి సభ్యులు గోపాల్‌సింగ్‌లోథ్, ముదిరాజ్ సంఘానికి చెందిన దేవరాల సంతోషి తదితరులు బిఆర్ఎస్ పార్టీలో చేరగా వారికి పార్టీ కండువాలను కప్పిపార్టీలో చేర్చుకున్నారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక శాసన సభ్యులు రాజాసింగ్ అభివృద్ధి కోసం పట్టించుకోవడంలేదన్నారు.డివిజన్ ఇన్‌చార్జ్ మహ్మద్‌సలీం, పి.అనిత,కె.కవిత,సారిక, జ్యోతి,ప్రియా,శంకర్‌సింగ్,సునీల్‌సింగ్ పాల్గొన్నారు.

## నర్సుల సేవలు అమోగం

**ముప్పిడి మధుకర్**

కంటోన్మెంట్, మే 12 ప్రభాతవార్త: వివిధ రోగాలతో బాధ పడుతూ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న రోగులకు వైద్య సేవలు అందించడంలో నర్సుల పాత్ర ఎంతో కీలకమైందని బిఆర్ఎస్ నేత ముప్పిడి మధుకర్ తెలిపారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం బోయిన్‌పల్లిలోని వివిధ ఆసుపత్రులలో పనిచేస్తున్న నర్సులను ఆయ న ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ప్రసాద్, డాక్టర్ జోస్నా, ప్రవీణ్ యాదవ్, నర్సులు మంజూ, వనిత, సృజనా తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా శివరామాంజనేయ దేవాలయం విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేక మహోత్సవం


కబీర్‌నగర్‌లో శ్రీశ్రీశ్రీ శివరామాంజనేయ విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేకంలో జలాదివాసం చేస్తున్న భక్తులు

యూసుఫ్‌గూడ, మే 12, ప్రభాతవార్త : కబీర్‌నగర్, మోతీనగర్ ఎక్స్‌టేన్షన్‌లోని శ్రీశ్రీశ్రీ శివరామాంజనే దేవాలయం విగ్రహ ప్రతిష్ట కుంభాభిషేకం మహోత్సవంలో భాగంగా అంగరంగ వైభవంగా జరిగింది. ఉదయం నుంచే భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని గణపతి పూజ, పుణ్యాహవచనం, గోపూజ, వాస్తు బలిహరణ, దేవాతా మూలమంత్ర హోమములు, జలాధివాస హోమములు, చతుర్వేద పారాయణం, పంచసుక్త హోమములు, సాయంత్రం ప్రజోశకాల పూజ, క్షీరాధివాసం, అష్టదిక్షు బలిహారణ, వర్గనీ కుంభ, కలాకుంభ, ఆవాహన పూజ, నీరాజన మంత్ర పుష్పములు, తీర్ధ ప్రసాద వినియోగం, తదితర పూజ కార్యక్రమాలను నిర్వహించారు. జలాధివాస హోమములో పెద్ద సంఖ్యలో భక్తులు వేదపండితులు, ఆలయ కమిటి సభ్యులు పాల్గొన్నారు.

**మోతీనగర్ శ్రీశృంగేరి శారద శంకర మఠంలో..** మోతీనగర్ ప్రాంతంలోని శ్రీశృంగేరి జగద్గురు మహాప్రస్థానం, శ్రీశారదాంబ నూతన పంచలోహా విగ్రహా ప్రతిష్ట ఆలయ చతుర్వేన్, సతీతమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఉదయంనుంచే శ్రీచంద్రమౌళీశ్వర ఆదిశంకర భగవాత్‌పాదులకు విశేష అలంకారము అర్చనలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో శ్రీశృంగేరిజగద్గురు మహాప్రస్థానం సియిఓ అడ్మినిస్ట్రేటర్ పద్మశ్రీ డాక్టర్ వీఆర్ గౌరిశంకర్, శాఖాదిపతి శివకుల శ్రీరామచంద్రమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీం కోర్టు తీర్పు అభినందనీయం

**తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి**

ధర్నాచౌక్, మే 12, ప్రభాతవార్త: ప్రజా ప్రభుత్వానిదే పాలనాధికారం అంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అభినందనీయమని తెలంగాణ అడ్వకేట్ జేఏసీ కన్వీనర్ పులిగారి గోవర్ధన్‌రెడ్డి అన్నారు. గవర్నర్ల రాజకీయ జోక్యం రాజ్యాంగ విరుద్ధం అంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుపై శుక్రవారం విలేఖరులతో మాట్లాడుతూ ప్రజలు ఓట్లు వేస్తే ఎన్నికయిన ప్రభుత్వాలు ప్రజలకు జవాబుదారీగా ఉండాలని, కాబట్టి నిజమైన అధికారాలు అసెంబ్లీకే ఉంటాయని అన్నారు. రాజ్యాంగానికి లోబడి, పార్లమెంటరీ విధానంలో పరిపాలన సాగిస్తున్న భారతదేశంలో గవర్నర్ల ఇష్టారాజ్యం చెల్లదనే సుప్రీం ఆదేశాలను అనుసరించి, రాష్ట్రాల గవర్నర్లు తమ అధికార పరిధులకు లోబడి నడుచుకుంటే మంచిదని అన్నారు. ఈ తీర్పు సమీప భవిష్యత్తులో రాజకీయ శాస్త్రంలో ఒక పాఠంగా నిలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం కూడా స్పందించి, కోర్టు తీర్పును గౌరవిస్తుందని భావిస్తున్నామన్నారు.

## విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

**కార్పొరేటర్ బన్నాలగీత ప్రవీణ్ ముదిరాజ్**


స్పోర్ట్స్ కిట్లను అందజేస్తున్న కార్పొరేటర్ కార్పొరేటర్ బన్నాల

నాచారం, మే 12 ప్రభాతవార్త: విద్యార్థులు క్రీడల్లో రాణించి తెలంగాణ క్రీడా ఖ్యాతిని చాటిచెప్పాలని చిల్కానగర్ కార్పొరేటర్ బన్నాలగీత ప్రవీణ్ ముదిరాజ్ పేర్కొన్నారు. ఉప్పల్ మున్సిపల్ స్టేడియం లో జోనల్ స్పోర్ట్స్ సమ్మర్ కోచింగ్ క్యాంపును ఏర్పాటు చేశారు. పోటీలో విజేతలకు కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి స్పోర్ట్స్ కిట్లను పంపిణీ చేశారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఈఈ నాగేందర్, గేమ్స్ ఇన్స్‌పెక్టర్ వెంకట్ రెడ్డి, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

**సాయిరాంనగర్‌లో సీసీరోడ్డు పనులను పర్యవేక్షించిన కార్పొరేటర్**

సాయిరాంనగర్‌లో కొనసాగుతున్న సీసీ రోడ్డు పనులను కార్పొరేటర్ గీత ప్రవీణ్ ముదిరాజ్ పర్యవేక్షించారు. పనుల్లో నాణ్యత ప్రమాణాలు పాటించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కార్పొరేటర్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజ్‌కుమార్, వర్క్‌ఇన్స్‌పెక్టర్ కేదార్, నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఎదుల కొండల్ రెడ్డి, శ్యామ్, శివ,బాలుతో పాటు కాలనీ అధ్యక్ష కార్యదర్శులు కందు కూరి వెంకటేశ్వర్లు, సీతారాం చారి, అశోక్‌రెడ్డి, సుధాకర్ రెడ్డి పాల్గొన్నారు.

**నేడు వివేక్‌నగర్ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమజ్జయంతి**

చిక్కడపల్లి, మే 12 ప్రభాతవార్త: వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయస్వామి దేవాలయంలో హనుమజ్జయంతి వేడుకలను శనివారం వైభవోపేతంగా నిర్వహించబోతున్నట్లు ఆలయం పునర్‌నిర్మాణ కమిటీ చైర్మన్ జి.మురళీప్రసాద్, మాచర్ల దేవనాథం వివరించారు. ఉదయం ఏడున్నరకు మన్యుసూక్తపూర్వక, పంచామృత, సింధూర అభిషేకం, అర్చన, ఆకుపూజ, వడమాల పూజలు, విశేష పూజలుంటాయన్నారు.


పదవ తరగతి పరీక్షల్లో పాసైన విద్యార్దినికి మిఠాయి తినిపిస్తున్న జి.జి.వై.ఎఫ్.చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్

**విద్యారంగంలో రాణిస్తే సమాజంలో గుర్తింపు**

బేగంబజార్, మే12 ప్రభాతవార్త: గడ్డం గంగాధర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులైన బాలికలకు గడ్డం గంగాధర్ ఫౌండేషన్‌చైర్మన్, బిఆర్ఎస్ నాయకులు గడ్డం శ్రీనివాస్‌యాదవ్ మిఠాయిలను తినిపించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ముమ్ముందు బాలికలదే భవిష్యత్తు అన్నారు. బాలికలు విద్యారంగంలో రాణిస్తే సమా జంలో మరింత గుర్తింపు పొందుతారన్నారు. మదురైకి చెందిన పూర్ణసుందరి అంధురాలైనప్పటికి నిరాశ చెందకుండా(ఐఎస్)సాధించి అందరికి ఆద ర్శంగా నిలిచిందన్నారు. కంటిచూపు లేకున్నప్ప టికి పట్టుదలతో విద్యను అభ్యసించి ఏకంగా ఐఎస్ సాధించడం గొప్పవిషయమన్నారు. తల్లిదండ్రులు ఎన్ని కష్టాలు వచ్చిన ఉన్నత విద్యను చదివించాలని కోరారు.

## పాత నేరస్థులకు నెల రోజులు జైలు

చార్మినార్, మే 12 ప్రభాతవార్త : పాతబస్తీ కాలాపత్తర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇద్దరు పాత నేరస్థులకు న్యాయస్థానం నెల రోజుల పాటు జైలు శిక్ష విధించింది.కాలాపత్తర్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బుచ్చయ్య కథనం ప్రకారం.. బసారత్ నగర్ ప్రాంతానికి చెందిన సయ్యద్ షెహనవాజ్ (23) ప్రైవేట్ ఉద్యోగి,తాడ్‌బన్‌కు చెందిన మహ్మద్ అబ్దుల్లా ఖాలీద్ (23) ప్రైవేట్ వా ్యపారి.పాత నేరస్థులైన షెహనవాజ్,ఖాలీద్‌లపై కాలాపత్తర్ పోలీస్ స్టేషన్‌లో అనుమాన రౌడీషీటర్ల కేసులు నమోదై ఉన్నాయి.కాగా వీరిద్దరూ జహనుమాలో అనుమానస్పదంగా తచ్చాడుతుండగా పోలీసులకు పట్టుబడ్డారు.ఇద్దరు పాత నేరస్థులను పోలీసులు కోర్టులో హాజరు పరచగా కోర్టు వారికి 30 రోజుల పాటు జైలు శిక్ష విధించిందని ఇన్‌స్పెక్టర్ బుచ్చయ్య తెలిపారు.ఈ కేసును కాలాపత్తర్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

## కార్మికులు, నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన మహనీయుడు నాయిని: హోంమంత్రి


నాయిని నరసింహారెడ్డి క్రికెట్ లీగ్‌లో గెలుపొందిన సభ్యులకు కప్ అందచేస్తున్న హోం మంత్రి

ధర్నాచౌక్, మే 12, ప్రభాతవార్త: కార్మికులు, నిరుపేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన మహనీయుడు నాయిని నరసింహారెడ్డి అని హోం మంత్రి మహమూద్ అలీ గుర్తు చేశారు. శుక్రవారం నాయిని నరసింహారెడ్డి జయంతి సందర్భంగా లోయర్‌ట్యాంక్‌బండ్‌లోని ఎన్టీఆర్ స్టేడియంలో ఆరు రోజుల నుండి నిర్వహించిన క్రికెట్ లీగ్–2 ఫైనల్ మ్యాచ్ ముగిసింది. ఈ ముగింపు వేడుకలకు ముఖ్య అతిధులుగా మంత్రులు మహమూద్ అలీ, తలసాని శ్రీనివాసయాదవ్‌లు హాజరై విజేతలకు కప్, లక్షరూపాయల నగదు అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర సాధనలో కేసీఆర్‌కు కుడి భుజంగా ఉండి, నాయిని ముందుండి పోరాటం చేశారని గుర్తు చేశారు. నాయిని స్ఫూర్తితో ఆయన బాటలో కార్మిక సంక్షేమమే ధ్యేయంగా నాయిని అల్లుడు, మాజీ కార్పొంరేటర్ వి.శ్రీనివాసరెడ్డి సేవలు అందించటం అభినందనీయమని కొనియాడారు. తెలంగాన తొలి, మలి ఉద్యమాలలో కీలక పాత్ర పోషించిన దివంగత నేత నాయిని నరసింహంరెడ్డి తెలంగాణ తొలి హోం శాఖా మంత్రిగా ఎనలేని సేవలు అందించారని గుర్తు చేశారు. నాయిని సేవలను గుర్తు చేస్తూ ప్రతి సంవత్సరం ఆయన జయంతి సందర్భంగా క్రికెట్ లీగ్‌లు నిర్వహించటం అభినందనీయమని నాయిని నరసింహారెడ్డి ఫౌండేషన్ అధ్యక్షులు వి.సమతారెడ్డి, ఉపాధ్యక్షులు నాయిని దేవేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వి.శ్రీనివాసరెడ్డిలను వారు అభినందించారు. నాయిని నరసింహారెడ్డికి రాష్ట్ర వ్యాప్తంగా అభిమానులు ఉన్నారని, ఆయన ఎప్పటికీ చిరస్మరణీయులని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నేతలు కల్వగోపి, బల్లెకారి రమేష్, రాములు, డేవిడ్, నేత శ్రీనివాస్, సిరిగిరి శ్యాం, సిద్దిక్, సాయి యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయి : ఎంపి లక్ష్మణ్


కార్యక్రమంలో మాట్లాడుతున్న డాక్టర్ కె.లక్ష్మణ్

మెహిదీపట్నం, మే 12, ప్రభాతవార్త : క్రీడలు శారీర దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని రాజ్యసభ సభ్యులు, బిజెపి జాతీయ ఓబిసి మోర్చ అధ్యక్షులు డాక్టర్ కె.లక్ష్మణ్ అన్నారు. మానవుని శరీరానికి నిత్య వ్యాయామం తప్పనిసరన్నారు. వ్యాయామం చేసేవారు ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ఖేలో భారత్ – జీతో భాగ్యనగర్ కార్యక్రమాన్ని పురస్కరించుకొని గుడిమల్కాపూర్ తాళ్లగడ్డ రాజలింగయ్య కబడ్డీ స్టేడియంలో బిజెపి కార్వాన్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఠాకూర్ అమర్‌సింగ్ ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.లక్ష్మణ్ పాల్గొని మాట్లాడారు. నేటి ఆధునిక జీవతంలో యువ తరం క్రీడలకు దూరమవుతున్నారని, క్రీడలపై ఆసక్తి కల్పించే బాధ్యత తల్లిదండ్రులపై ఉందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు.కేంద్ర ప్రభుత్వం యువతకు క్రీడలపై ఆసక్తిని పెంపొందించేదుకు అనేక కార్యక్రమాలను చేపడుతుందని తెలిపారు. హైదరాబాద్ జిల్లా నుంచి 36 టీంములు ఈ కబడ్డీ పోటీల్లో పాల్గొన్నాయని, పోటీల్లో గెలుపొందిన వారికి నగదు బహుమతులను అందజేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అనంతరం సీనియర్ కబడ్డీ కోచ్‌లను, క్రీడాకారులను శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఖేలో భారత్ కన్వీనర్ శంకర్ యాదవ్, బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షులు పాండు యాదవ్, బిజెపి కార్వాన్ నియోజకవర్గ యువ నాయకులు ఠాకూర్ యోగిరాజ్ సింగ్, డిజ్వర్‌సింగ్, సునీల్ యాదవ్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి



సంజీవరెడ్డి నగర్, మే 12, ప్రభాతవార్త : ఎర్రగడ్డ జంక్షన్ పాయింట్ వద్ద సుమారు 60 నుండి 65 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమయ్యింది. ఇన్స్‌పెక్టర్ ముత్తు యాదవ్ తెలిపిన వివరాల ప్రకారం సనత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం రాత్రి 9గంటల ప్రాంతంలో ఎర్రగడ్డ వద్ద గుర్తు తెలియని వ్యక్తి కదలేని స్థితిలో ఉండడంతో అంబులెన్స్‌లో గాంధీ హాస్పిటల్‌లో అడ్మిట్ చేయగా చికిత్స పొందుతూ శుక్రవారం చనిపోయినట్లు డ్యూటి డాక్టర్లు తెలియజేసినట్లు తెలిపారు. ఆచుకి తెలిసిన వారు ఈ క్రింది నంబర్‌లలో సంప్రదించాల్సిందిగా తెలిపారు.

## భోజగుట్టలో అసంపూర్తిగా ఉన్నటువంటి డబుల్ బెడ్‌రూం ఇండ్లను పూర్తి చేయాలి


మాట్లాడుతున్న చాట్ల చిరంజీవి

మెహిదీపట్నం, మే 12, ప్రభాతవార్త : బోజగుట్టలో అసంపూర్తిగా ఉన్నటువంటి డబుల్ బెడ్‌రూం ఇండ్ల పనులను పూర్తిచేయడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం దారుణమని బీఎస్పీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు చాట్ల చిరంజీవి అన్నారు. అధికార పార్టీకి చెందిన స్థానిక నాయకుల వర్గపోరు, బిజెపి నాయకులు ఆడుతున్న నాటకాలతోనే బోజగుట్టలోని డబుల్ బెడ్‌రూం ఇండ్ల పనులు నిలిచిపోయాయని ఆరోపించారు. బిఎస్పీ నాంపల్లి నియోజకవర్గ అధ్యక్షులు కె.చింతలయ్య ఆధ్వర్యంలో బోజగుట్టలోని డబుల్ బెడ్‌రూం ఇండ్లను పరిశీలించి స్థానికులు పడుతున్న అవస్థలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా చాట్ల చిరంజీవి మాట్లాడుతూ..బోజగుట్టలో ఎంతో మంది నిరుపేదలు గుడిసెలు వేసుకొని జీవనం కొనసాగిస్తున్నారని, వారికి డబుల్ బెడ్‌రూం ఇండ్లు కట్టిస్తామని చెప్పి గుడిసెలను ఖాళీ చేయించి సంవత్సరాలు గడుస్తున్నా ఎందుకు డబుల్ బెడ్‌రూం పనులు పూర్తి చేయడం లేదని ప్రశ్నించారు. గుడిసెలను ఖాళీ చేసిన పేద ప్రజలు అద్దెరూముల్లో ఉంటూ అద్దె చెల్లించలేని పరిస్థితుల్లో అనేక అవస్థలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటి వరకు నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్ల పనులు నాసిరకంగా ఉన్నాయన్నారు. బిజెపి దొంగనాటకాలాడుతూ పేద ప్రజలకు పట్టాలు ఇప్పిస్తామని చెప్పడం సిగ్గుచేటన్నారు. స్థానికంగా ఉన్నటువంటి నాయకుల స్వార్ధ ప్రయోజనాల కోసం పేద ప్రజలను రోడ్డున పడేసారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం చొరవతీసుకొని డబుల్ బెడ్‌రూం ఇండ్లను పూర్తి బోజగుట్ట వాసులకు అందజేయాలని, లేకుంటే బిఎస్పీ పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. ఆయన వెంట బిఎస్పీ హైదరాబాద్ జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జ్ వినోద్ స్థానిక నాయకులు బాలయ్య, యాకయ్య, నరేష్ పర్వతాలు, మాణిక్యం బోజగుట్ట వాసులు ఉన్నారు.

## యాదవులను కించపరిచేలా మాట్లాడిన రేవంత్‌రెడ్డిని టిపిసిసి అధ్యక్ష పదవి నుంచి తొలగించాలి

చిక్కడపల్లి, మే 12 ప్రభాతవార్త: యాదవ సామాజిక వర్గం మనోభావాలు దెబ్బతినే విధంగా టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించడం శోచనీయమని బిఆర్‌టియు రాష్ట్ర అధ్యక్షుడు జి.రాంబాబుయాదవ్ అన్నారు. యాదవులకు సంబంధించే పనుల ను కించపరిచే విధంగా మాట్లాడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు బాగ్‌లింగంపల్లిలోని బిఆర్‌టియు రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడారు. టిపిసిసి అధ్యక్షుడైన రేవంత్‌రెడ్డి కులవృత్తులను ప్రోత్సహించాల్సిందిపోయి, ఆ వృత్తులను కించపరిచే విధంగా మాట్లాడడం ఎంతవరకు సబబు అని, వెంటనే యాదకుల పట్ల మాట్లాడిన అంశాలను వెనక్కి తీసుకోవాలని, అంతేకాకుండా యాదవ సమాజానికి వెంటనే క్షమాపణలు తెలపాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్రమంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌పై వివిధ రకాలుగా మాట్లాడిన మాటలు అభ్యంతరకరమైనవని, యాదవులంతా నిజాయితీపరులనే విషయం అనే రాజకీయ పార్టీలోని పెద్దలు చెప్పిన విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు.

## 49వ రోజుకు చేరిన హాత్ సే హాత్ జోడో యాత్ర



సమస్యలు తెలుసుకుంటున్న నందికంటి శ్రీధర్

అల్వాల్, మే 12 ప్రభాతవార్త: మల్కాజిగిరి మెడ్చెల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ నిర్వహిస్తున్న హాత్ సే హాత్ జోడో యాత్ర 49వ రోజుకు చేరింది. శుక్రవారం మచ్చబొల్లారం డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాలులో ఆయన పాదయాత్ర చేసి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఆరోగ్యశ్రీ ద్వారా 5లక్షలు భీమా, రైతులకు 2లక్షలు రుణమాఫీ, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు, ఉద్యగ భద్రత తదితర సంక్షేమ పథకాలను అమలు చేస్తామని నందికంటి ప్రజలకు హామీ ఇచ్చారు. కేంద్రం, రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక ప్రభుత్వాలు ఉన్నాయని వాటిని గద్దె దించాల్సిన అవసరం ఉందన్నారు. కాంగ్రెస్ ద్వారా రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమం లో నేతలు డోలి రమేష్, శ్రీనివాస్‌గౌడ్, సిఎల్ యాదగిరి, పవన్, శ్రీనివాస్, సూర్యప్రకాష్ రెడ్డి, శివకుమార్, పాతాలు, వీనస్ మేరి, విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## నేషనల్ ఇన్ ల్యాండ్ ఫిషర్‌మెన్ డెవలప్‌మెంట్ కమిటీ జాతీయ చైర్మన్‌గా దేశబోయిన రఘు

సికింద్రాబాద్, మే 12 ప్రభాతవార్త : సికింద్రాబాద్ నియోజకవర్గం వారాసిగూడకు చెందిన అడ్వకేట్ దేశబోయిన రఘును నేషనల్ అసోసియేషన్ ఆఫ్ ఫిషర్‌మెన్ (ఎన్ఏఎఫ్) నేషనల్ ఇన్ ల్యాండ్ ఫిషర్‌మెన్ డెవలప్‌మెంట్ కమిటీ జాతీయ చైర్మన్‌గా నియమించారు. దేశబోయిన రఘు ఇప్పటికే తెలంగాణ రాష్ట్ర గంగపుత్ర సంఘం రాష్ట్ర అధ్యక్షుడిగా, జాతీయ మత్స్యకార సంఘం తెలంగాణ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. రఘు నియామకం పట్ల రాష్ట్ర గంగపుత్ర సంఘం నేతలు హర్షం వ్యక్తం చేస్తూ పొందిన ప్రతి పదవికి న్యాయం చేస్తూ అందరికి అండగా ఉంటున్న రఘు మరిన్ని పదవులు అలంకరించాలని ఆకాంక్షించారు. ఆయనను శాలువాకప్పి ఘనంగా సన్మానించారు.

## విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యనందించాలి



వెంగళరావునగర్ నలంద పాఠశాలలో విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల చైర్మన్ మంతెన శ్రీనివాస రాజ

యూసుఫ్‌గూడ, మే 12, ప్రభాతవార్త : విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించినపుడే భవిష్యత్తులో రాణించగలుగుతారని నలంద విద్యా సంస్థల అధినేత, చైర్మన్ మంతెన శ్రీనివాస రాజ అన్నారు. పాఠశాలలో ప్రతిభ కనబరి చిన విద్యార్థిని విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. ఈకార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ సూర్యనారాయణ కశ్యప్ వర్మ, టీచర్లు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 58,59 జీవోలో ఇండ్లను క్రమబద్దీకరణ చేసుకోవాలి : ఆర్ఐ.మల్లేశ్వర్ రెడ్డి



రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో స్థలాల క్రమబద్దీకరణ సదస్సులో ప్రసంగిస్తున్న ఆర్ఐ మల్లేశ్వర్ రెడ్డి

కంటోన్మెంట్,మే 12 ప్రభాతవార్త: ప్రభుత్వ స్థలాల్లో నివాసం ఉంటున్న నిరుపేదల స్థలాలపై క్రమబద్దీకరణ చేసుకునేందుకు ప్రభుత్వం విడుదల చేసిన 58,59 జీవో ప్రకారం తమ తమ స్థలాలను క్రమబద్దీకరణ చేసుకోవాలని మారేడ్‌పల్లి రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ మల్లేశ్వర్ రెడ్డి సూచించారు. శుక్రవారం మోండా డివిజన్‌లోని రైల్ నిలయం అంబేద్కర్ నగర్‌లో ఏర్పాటు చేసిన అవగాహన సదస్సులో 58,59 జీవోకు సంబంధించిన పలు అంశాలను బస్తీ వాసులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ నగర్ బస్తీ నాయకులు రౌతు రాజయ్య, చిన్న వీరయ్య, పంగ రాజయ్య, పి.వెంకటేశ్, నారాయణ, రాము తదితరులు పాల్గొన్నారు.

## వినాయకుని విగ్రహ పునప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్ట

శామీర్‌పేట, మే 12, ప్రభాతవార్త : లక్ష్మాపూర్ గ్రామంలోని శ్రీహనుమాన్ దేవాలయంలో వినాయకుని విగ్రహ పునప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమాలను ఘనంగ నిర్వహించారు. ఈ సందర్భంగ ఆలయం ప్రాంగణంలో రెండు రోజుల పాటు ప్రత్యేక పూజలు నిర్వహించటం జరిగింది. శుక్రవారం మూడుచింతలపల్లి మండలంలోని లక్ష్మాపూర్ గ్రామంలో రెండవ రోజున వినాయకుని విగ్రహ పునప్రతిష్ట, ధ్వజస్థంభ ప్రతిష్ట కార్యక్రమాలు అంగరంగ వైభవంగ జరిగాయి. భారీ సంఖ్యలో భక్తజనం పాల్గొని శ్రీస్వామి వారిని దర్శించుకున్నారు. ఉదయం 9గంటల నుంచి హోమం, మంటపారాధన 10.15నిమిషాలకు వేదపండితుల మంత్రోఛ్చారణ మధ్య యంత్ర ప్రతిష్ట, వినాయకుని విగ్రహం పునప్రతిష్ట, ధ్వజస్థంభం ప్రతిష్టా మహోత్సవాలు కన్నుకల పండుగగా నిర్వహించారు. ఈ ఆలయంలో వైదిక నిర్వాహకులు వెంకటేశ్వరశర్మ ఆధ్వర్యంలో క్యాతం మధుకృష్ణ-కవిత దంపతులు, రాఘవేందర్-కరుణ దంపతులు హోమం కార్యక్రమంలో కూర్చున్నారు. ఈ పూజా కార్యక్రమంలో గ్రామ సర్పంచు సింగం అంజనేయులు, ఉపసర్పంచు వైద్యనాథ్, ఆలయ ఇన్‌చార్జి పవన్‌కుమార్, వార్డుసభ్యులు సురేశ్, శివాలయం కమిటీ చైర్మన్ వీరేశంగుప్తా, మండల ఆర్యవైశ్య సంఘం మాజీ చైర్మన్ జి.శ్రీనివాస్‌గుప్తా, నాయకులు బండి జగన్నాధం, ఎం.సత్యనారాయణ, జహంగీర్, ఎం.శ్రీశైలం, కీసరి నర్సింలు, చిత్తయ్యగౌడ్, గౌటె శ్రీనివాస్, ఎల్ అరుణ్, డప్పు రతన్, ఆలయ పూజారి టి.రమేశ్, ఎన్.ఉపేందర్‌రావు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో పెయింటర్ మృతి

బేగంపేట మే 12 ప్రభాతవార్త : బేగంపేట పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రకాశ్‌నగర్ లో విద్యుదాఘాతానికి గురై ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన గురువారం చోటు చేసుకుంది. ఇన్స్‌పెక్టర్ పి.శ్రీనివాసరావు కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. నల్లగొండ జిల్లా నూతనకల్ మండలం ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన మన్నూరు వెంకన్న (40) బతుకు దెరువు కోసం రెండు సంవత్సరాల క్రితం నగరానికి వచ్చాడు.భవన నిర్మాణ పనులు, పెయింటింగ్ పనులు చేసేందుకు రోజు వారీ కూలీగా వెళుతుంటాడు.అయితే గత కొంత కాలంగా సతీష్ అనే కాంట్రాక్టర్ వద్ద పనిచేస్తున్నాడు. గురువారం సాయంత్రం బేగంపేట ప్రకాష్‌నగర్‌లోని ఓ ఇంటికి రంగులు వేస్తున్నారు. మొదటి అంతస్తుకు రంగులు వేసేందుకు తడిసి పోయిన కట్టెలపై నిల్చుని పనిచేస్తున్నాడు. పక్కనే ఉన్న హైటెన్షన్ తీగలకు వెంకన్న చేయితగలడం, అతను పచ్చి కర్రల మీద నిలబడి ఉండటంతో పెద్ద శబ్దంతో విద్యుదాఘాతం సంభవించింది.ఈ ఘటనలో వెంకన్న తీవ్ర గాయాలపాలయ్యాడు. వెంటనే చుట్టు పక్కల ఉన్న వారు అతన్ని చికిత్స నిమిత్తం ఓ ప్రయివేటు ఆస్పత్రికి తీసికెళ్లారు. అప్పటికే వెంకన్న మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. పనుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించి, ప్రమాదానికి కారణమైన కాంట్రాక్టర్ సతీష్‌పై కేసు నమోదు చేయనున్నట్లు బేగంపేట పోలీసులు తెలిపారు.

## దళితుల సాధికారత కోసమే దళిత బంధు

**ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి**



దళిత బంధు యూనిట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి, కార్పోరేటర్లు శాంతిసాయిజన్ శేఖర్, పన్నాల దేవేందర్ రెడ్డి

నాచారం, మే 12 ప్రభాతవార్త: దళితుల సాధికారత కోసమే దళిత బందును సీఎం కేసీఆర్ తీసుకొచ్చారని ఉప్పల్ ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి పేర్కొన్నారు. దళిత బందు పథకం కింద నాచారంకు చెందిన తుంగ తిరుపతికి మంజూరైన భువన చంద్ర సిమెంట్, స్టీల్ యూనిట్‌ను కార్పోరేటర్లు శాంతి సాయిజన్ శేఖర్, పన్నాల దేవేందర్ రెడ్డి, ప్రభుదాస్‌లతో కలిసి ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భేతిసుభాష్ రెడ్డి మాట్లాడుతూ లబ్దిపొందిన వారు సక్రమంగా వ్యాపారం చేసి ఆర్థిక స్వాలంబన దిశగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పోరేటర్ శ్రీనివాస్ రెడ్డి, జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి, గరిక సుధాకర్, డివిజన్ అధ్యక్షులు మేకల ముత్యం రెడ్డి, సాయిజన్ శేఖర్, కాటెపల్లి రవీందర్ రెడ్డి, శ్రీరాం సత్యనారాయణ, కట్టబుచ్చన్న, కర్ణాకర్, రమేష్, రాజేష్, బాలరాజు, రాజు, నర్సింగ్‌రావు, రఫిక్,కృష్ణ, అశోక్, రాజేష్, శ్రీధర్ పాల్గొన్నారు.

## లిఫ్ట్ ఇస్తామని చెప్పి బెదిరించి డబ్బులు ఎత్తుకెళ్లిన 8 మంది రిమాండ్

కంటోన్మెంట్, మే 12 ప్రభాతవార్త: ద్విచక్రవాహనంపై లిఫ్ట్ ఇస్తామని మాయమాటలు చెప్పి నిర్మానుష్య ప్రదేశానికి తీసుకెళ్లి చితకబాధి డబ్బులు లాక్కున్న పలువురిని మారేడ్‌పల్లి పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. ఇన్‌స్పెక్టర్ నేతాజీ తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్ నగర్ జిల్లాకు చెందిన గుగులోతు లక్ష్మణ్ 29 ఈ నెల 10వ తేదీన రాత్రి 11 గంటల సమయంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి జెబిఎస్‌కు వెళ్లేందుకు బస్టాప్‌లో ఆటో కోసం ఎదురు చూస్తున్న సమయంలో పికెట్ ప్రాంతానికి చెందిన కౌశిక్, కరుణకర్, గిరిశ్‌బాల అనే వ్యక్తులు 2 ద్విచక్రవాహనాలపై వచ్చి లక్ష్మణ్‌ను ఎక్కడి వెళ్లాలని అడిగారు. తాను జెబిఎస్‌కు వెళ్ళాలని చెప్పడంతో తాము కూడా అక్కడికే వెలుతామని లక్ష్మణ్‌ను ద్విచక్రవాహనంపై ఎక్కించుకొని పికెట్ చుట్టుప్రక్కల ఉన్న బస్తీలను తిప్పారు. సమీపంలో ఉన్న మహంకాలి దేవాలయం వద్దకు లక్ష్మణ్‌ను తీసుకు వచ్చి అక్కడే ఉన్న మరో వారి స్నేహితులు వెంకట రమణ నాయుడు, ప్రణయ్, అకాశ్, నవీన్‌లు అందరు కలిసి లక్ష్మణ్‌ను చంపుతామని బెదిరించి అతని వద్ద ఉన్న 1200 రూపాయల నగదును తీసుకొని కేంద్రియ విద్యాలయం స్కూల్ వద్ద వదిలేసి పారిపోయారు. బాధితుడు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. శుక్రవారం 8 మంది నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరుపర్చగా నిందితులకు 14 రోజుల రిమాండ్ విధించినట్లు మారేడ్‌పల్లి ఎస్ఐ వి.సుదర్శన్ తెలిపారు.

## పేద ప్రజలను మోసం చేస్తున్న రియల్‌ఎస్టేట్ వ్యాపారస్తులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి

చిక్కడపల్లి, మే 12 ప్రభాతవార్త: ప్రజలకు మాయమాటలు చెప్పి కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారస్తులు డీటీసీపీ లేఅవుట్‌ల ముసుగులో భారీగా మోసాలకు పాల్పడుతున్నారని, వీరి బారిన పడిన బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని తెలంగాణ మాదిగ పరిరక్షణ సమితి(టిఎంపిఎస్) వ్యవస్థాపక అధ్యక్షుడు గారె వెంకటేశ్ మాదిగ విజ్ఞప్తి చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో అగ్రిగోల్డ్ స్కీం, బెంగాల్‌లో శారదా స్కీమ్, తెలంగాణలో స్పెక్ట్రా వెంచర్ వంటి మోసాలు అంత ఇంతా కాదని, ఈ వెంచర్ మోసాలపై ప్రభుత్వం ఒక ప్రత్యేక కమిటీ వేసి స్పెక్ట్రా ఇండియా హౌజింగ్ ప్రైవేట్ లిమిటెడ్‌లో ప్లాట్లు కొన్న బాధితులకు న్యాయం చేసి బాధితులను కఠినంగా శిక్షించాలని శుక్రవారం బాగ్‌లింగంపల్లిలోని టిఎంపిఎస్ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సంస్థ వెంచర్ల పేరుతో వేల మందిని ఏజెంట్లుగా పెట్టుకుని అమాయక ప్రజలను ప్లాట్లను కొనుగోలు చేసే విధంగా వేలల్లో ఈఎంఐలు నెలానెలా వాయిదాలు కట్టించుకొని, వాయిదాల టైం అయిపోయినా కూడా ప్లాట్లు కొన్న వారికి రిజిస్ట్రేషన్‌లు చేయకుండా తప్పించుకొని తిరుగుతున్న ఆ సంస్థ యజమానులపై ప్రభుత్వం మనీలాండరింగ్ కేసులు నమోదు చేయాలని, ఆ సంస్థ ఆస్తులను ప్రభుత్వం స్వాధీనం చేసుకుని ప్లాట్లు కొన్న వారికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఎల్‌బి.నగర్‌లోని స్పెక్ట్రా కార్యాలయాన్ని సోమవారం ముట్టడి చేయబోతున్నామని, బాధితులు చెల్లించిన డబ్బు రసీదులు తీసుకురావాలని పిలుపునిచ్చారు.

## ప్రకాష్ నగర్ ఎక్స్‌టెన్షన్‌లో నివాసితులకు రక్షణగా ఉంటా: ఎమ్మెల్యే మాధవరం



ప్రకాష్‌నగర్ ఎక్స్‌టెన్షన్‌లో మాట్లాడుతున్న ఎమ్మెల్యే మాధవరం

బేగంపేట మే 12,ప్రభాతవార్త : బేగంపేట ప్రకాష్‌నగర్ ఎక్స్ టెన్షన్‌లో ఇళ్ల నివాసితులకు రక్షణగా ఉంటానని కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు.ఎవరైనా పేదల ఇళ్ల జోలికి వస్తే ఊరుకునేది లేదని ఆయన హెచ్చరించారు.బస్తీలోని ప్రతి ఇంటికీ రక్షణగా ఉంటానని ఆయన హామీ ఇచ్చారు.శుక్రవారం సంబంధితశాఖ అధికారులు స్థానిక కార్పోరేటర్ టి.మహేశ్వరి శ్రీహరితో కల్సి ఎక్స్ టెన్షన్‌లో పర్యటించారు.ఈ సందర్భంగా బస్తీ వాసులు తమ ఇళ్లను కొందరు ఆక్రమించుకోవాలని చూస్తున్నారని, ఇళ్లను విక్రయించాలని తమపై వత్తిడి తెస్తున్నారని,బస్తీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వచ్చారు.స్పందించిన ఆయన కొందరు తమకు తామే ఇళ్లను విక్రయించుకుంటున్నారని,మధ్యవర్తుల మాటలు నమ్మి మోసపోవద్దన్నారు.బస్తీ వాసులంతా కలిసి కట్టుగా ఉండాలని తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు.ఇళ్లు అమ్ముకునేందుకు ప్రయత్నించే వారితో ,గోడౌన్లు ఏర్పాటు చేసుకున్న వారితో తనకు సంబందం లేదన్నారు.పేదల ఇళ్ల జోలికొస్తే కేసులు నమోదు చేయాలని పోలీసులను ఆదేశించారు.ఆక్రమణ దారులు ఎవరైనా దౌర్జన్యానికి దిగితే రాళ్లతో కొట్టి తరమాలన్నారు.కోర్టు స్టేటస్‌కో ఇచ్చినప్పటికీ కొందరి ఇళ్లను ఎలా కూల్చివేశారంటూ ఎమ్మెల్యే మండిపడ్డారు.బస్తీలో రోడ్లు వేసేందుకు ప్రతిపాదనలు సిద్దం చేయాలని పోయిన దసరా పండుగ సందర్భంలో చెప్పినప్పటికీ ఎందుకు పట్టించుకోవడం లేదంటూ జీహెచ్ఎంసీ ఈఈ సుదర్శన్ ను ఎమ్మెల్యే నిలదీసారు.సీవరేజీ ,మంచినీటి పైపులైన్లు వేశారని, అయితే రోడ్లు వేయడంలో ఇబ్బంది ఏమిటని ప్రశ్నించారు.తమాషాలు చేయవద్దని,రోడ్లు వేయని పక్షంలో అధికారి ఇంటి ముందు కూర్చుని ధర్నా చేయవలసి వస్తుందని హెచ్చరించారు. అధికారులు తమాషాలు చేయకండి.పనిచేస్తే ఇక్కడ ఉండండి.లేదంటే ట్రాన్స్‌ఫర్ అయి పోండి అంటూ అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు.బస్తీ వాసులంతా ఎవరి ప్రలోభాలకు లొంగకుండా ఇళ్లు అమ్ముకోవద్దని తీర్మానం చేసుకోండి అంటూ బస్తీ వాసులకు సూచించారు.ఇక్కడి ఇళ్ల విషయంలో ఏ పార్టీ వారు ఇన్‌వాల్వ్ అయినా భయపడేది లేదని ఆయన హెచ్చరించారు.తమ హయాంలోనే ఇక్కడ రోడ్డు నిర్మాణం,డ్రైనేజీ,మంచి నీరు వంటి మౌళిక సదుపాయాలు కల్పించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో ఎమెమ్మెల్యేతో పాటు బీఆర్ఎస్ నాయకులు టి.శ్రీహరి,నరేష్,సామాల పాండు,నారాయణ,పద్మారెడ్డి, టి.శ్రీనివాస్,స్థానిక నాయకులు భూమయ్య,శేఖర్,బంగారి శ్రీను,రాజయ్య, బస్తీవాసులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రకాష్‌నగర్ ఎక్స్ టెన్షన్‌లో బేగంపేట ఇన్స్‌పెక్టర్ పి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఎస్సై వరలక్ష్మి ,పోలీసుసిబ్బంది బందోబస్తు ఏర్పాటు చేసారు.



కుంభాభిషేక మహోత్సవంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ వెంగళరావు

## ప్రత్యేక పూజలు

మూసాపేట, మే 12, ప్రభాతవార్త : కూకట్‌పల్లి నియోజవకర్గం పరిధిలోని 116 డివిజన్ అల్లాపూర్, కబీర్‌నగర్‌లో శ్రీశ్రీశ్రీ శివ రామాంజనేయ దేవాలయ విగ్రహ ప్రతిష్ట, కుంభాభిషేక మహోత్సవం శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి కూకట్‌పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కార్పోరేటర్ పిసిసి సభ్యులు గొట్టిముక్కల వెంగళరావు ముఖ్య అతిథిగా హాజరై, స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## వృద్ధుల తెలంగాణగా తీర్చిదిద్దుతున్న కెసిఆర్

**జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్**



తెలంగాణ బిసి ఉద్యోగుల సంఘ నూతన అధ్యక్ష ప్రధాన కార్యదర్శులను సత్కరిస్తున్న జాజులశ్రీనివాస్‌గౌడ్

రవీంద్రభారతి, మే 12 ప్రభాతవార్త : గత ప్రభుత్వాలలో బిసి ఐఎఎస్ అధికారులుండేవారని, తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కెసిఆర్ ఒక్క బిసి ఐఎఎస్ అధికారిని నియమించకపోవడమే కాకుండా అన్నిశాఖల్లో రిటైర్మెంట్ ఉద్యోగుల్నే స్పెషల్ ఆఫీసర్ల పేరుతో, ప్రభుత్వ సలహాదారులుగా నియమిస్తూ ఎంతోమంది అధికారులకు ఉన్నత పదవుల్లో అవకాశం దక్కకుండా చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా కాకుండా వృద్ధుల తెలంగాణగా తీర్చిదిద్దుతున్నారని జాతీయ బిసి సంక్షేమ సంఘం జాతీయాధ్యక్షుడు జాజుల శ్రీనివాస్‌గౌడ్ ఎద్దేవాచేస్తూ వెంటనే వారిని తొలగించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ బిసి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో శుక్రవారం మధ్యాహ్నం ఎన్నికైన సంఘం నూతన కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జాజుల బిసి సంక్షేమ రాష్ట్రాధ్యక్షుడు బైరి రవికృష్ణ, వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్, బిసి మహిళాసంఘ అధ్యక్షురాలు రమా, నాయకులు గొడుగు మహేష్‌యాదవ్, మణిమంజరి తదితరులతో కలిసి తెలంగాణ బిసి ఉద్యోగుల సంఘం నూతన అధ్యక్షుడుగా డా. ఎన్.బాలాచారి, ప్రధాన కార్యదర్శిగా ఎం.చంద్రశేఖర్‌గౌడ్‌లను అభినందించి ఘనంగా సత్కరించి ప్రసంగించారు.

## వైవిధ్యభరిత రచనలు వెన్నెలజలపాతం అచ్చికబుచ్చికలు : ఎమ్మెల్సీ సురభి వాణిదేవి



రచయిత్రి ఉమాదేవి పుస్తకాలను ఆవిష్కరిస్తున్న వాణిదేవి, మామిడిహరికృష్ణ

రవీంద్రభారతి, మే 12 ప్రభాతవార్త : తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ, పి.వి.సాహిత్యపీఠం సంయుక్త ఆధ్వర్యంలో రవీంద్రభారతిలోని సమావేశ మందిరంలో ప్రముఖ రచయిత్రి ఉమాదేవి ఇల్లెందుల (కల్వకోట) రచించిన వెన్నెల జలపాతం, అచ్చికబుచ్చికలు పుస్తకాలు ఎంతో వైవిధ్యభరితంగా ప్రతీ పాఠకుడిని ఆకట్టుకొని చదివించేరీతిలో ఉన్నాయని తెలంగాణ మహిళా విశ్వవిద్యాలయం ప్రిన్సిపాల్, సాహితీవేత్త ఆచార్య వారిజారాణి అధ్యక్షతన ఘనంగా జరిగిన పుస్తకాల విష్కరణ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ విద్యావేత్త, ఎమ్మెల్సీ సురభి వాణిదేవి విశిష్ట అతిథులు తెలంగాణ భాషా సాంస్కృతికశాఖ సంచాలకుడు డా. మామిడి హరికృష్ణ, పి.వి.గ్లోబల్ ఫౌండేషన్ ఛైర్మన్ పి.వి.ప్రభాకరరావు, యువభారతి, నవ్యసాహితీ సమితి అధ్యక్షుడు ఆచార్య ఫణీంద్ర తదితరులతో కలిసి ఆవిష్కరించి ప్రసంగిస్తూ అన్నారు. రచయిత్రి, కవయిత్రి ఉమాదేవి కొవిడ్-19 విపత్కర సమయంలో వినూత్నమైన ఎన్నో అంశాలతో ప్రతీ గురువారం ఫేస్‌బుక్‌లో రచించిన మ్యూజింగ్స్ అనదగ్గ అచ్చికబుచ్చికలు, వివిధ అంశాలు, సంఘటనలు, ఆలోచనలతో కూడిన బహుమతి పొందిన కవితలతో అద్భుతంగా రూపొందించిన సంకలనం వెన్నెల జలపాతం పుస్తకాలను ఆవిష్కరించి రచయిత్రిని ఎంతగానో అభినందిస్తూ మరిన్ని అద్భుత రచనలు ఆమె కలం ద్వారా జాలువారాలని ఆకాంక్షించారు. ఉమాదేవి రచనల్లో రమణీయమైన అర్థాలు, శబ్దాలు, దృశ్యాల కలబోత కావ్యమని, అందుకు నిదర్శన వెన్నెల జలపాతమని మామిడి హరికృష్ణ అంటూ ప్రసంగించారు.

## నాటక ప్రదర్శనకు సృజనాత్మకత ఎంతో అవసరం : పద్మశ్రీ మహ్మద్‌అలీబేగ్

నాంపల్లి, మే 12 ప్రభాతవార్త : రంగస్థల నాటక ప్రదర్శనలో కథ, దర్శకత్వం, నటీనటుల నటనలతోపాటు సృజనాత్మకత ఎంతో అవసరమని, దానికి సాంకేతికతను జోడించినప్పుడే నాటకం జనరంజకంగా రక్తికడుతుందని ప్రముఖ రంగస్థల కళాకారుడు పద్మశ్రీ మహ్మద్‌అలీబేగ్ అన్నారు. పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం, తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతికశాఖ సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం విశ్వవిద్యాలయంలోని డా. నందమూరి తారక రామారావు కళామందిరంలో 10రోజుల జాతీయ రంగస్థల సాంకేతిక శిక్షణా శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరైన అలీబేగ్ నాటకరంగ కళాకారులు పాశ్చాత్య సాహిత్య నాటకాలవైపు మొగ్గుచూపకుండా భారతీయ సంస్కృతికి అద్దంపట్టే చారిత్రిక, సాంఘిక ఇతివృత్తాలను రంగస్థలంపై ప్రదర్శించడానికి తమవంతు బాధ్యతగా విశేషకృషి చేయాలని సూచించారు. ఈ శిబిరంలో శిక్షణ పొందిన కళాకారులు టీవి. సినిమా రంగాలలో రాణిస్తూనే ముఖ్యంగా గ్రామీణ యువతకు రంగస్థల నాటకాలను పరిచయం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య భట్టురమేష్ నాటక ప్రదర్శనకు కావాల్సిన సాంకేతిక ఆవశ్యకత, ప్రాముఖ్యతలను విశ్వవిద్యాలయ విద్యార్థులకు తెలియజేసేందుకు ఏర్పాటు చేసిన ఈ పదిరోజుల శిక్షణా శిబిరం ఎంతగానో తోడ్పడుతుందని, ఇకముందు ప్రతీయేడాది కోర్సు మధ్యలో ఇలాంటి శిబిరాలను ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. శిబిరం సంచాలకుడు, నాటకరంగ నిపుణుడు ఎల్.వి.భూషణ్, విశ్వవిద్యాలయం రంగస్థల కళలశాఖాధిపతి డా. కోట్ల హనుమంతరావు శిక్షణా శిబిరం వివరాలను సవివరపరిచారు. అనంతరం 10రోజుల జాతీయ రంగస్థల సాంకేతిక శిక్షణా శిబిరం ప్రారంభమైంది.

## ఘాన్సీబజార్‌లో పేరుకు పోయిన చెత్తా చెదారం



ఘాన్సీబజార్ హైకోర్టు రహదారిలో పేరుకు పోయిన చెత్త కుప్పలు

చార్మినార్,మే 12 ప్రభాతవార్త : పాతబస్తీ ఘాన్సీబజార్ హైకోర్టుకు ప్రధాన రహదారికి వెళ్లే రహదారిలో చెత్త కుప్పలు పేరుకు పోవటంతో స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందుల పాలవుతున్నారు.ఇక్కడ సక్రమంగా పారిశుధ్య పనులు జరగనందున చెత్త కుప్పలు నుంచి విపరీతమైన దుర్వాసన వ్యాపించటంతో ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. ఘాన్సీబజార్ వస్త్రాల వ్యాపారానికి ప్రసిద్ధి గాంచటంతో నిత్యం జంట నగరాలలోని పలు ప్రాంతాలకు చెందిన వినియోగదారులు బట్టలు ఖరీదు చేయటానికి వస్తుంటారు. రహదారిలో చెత్త కుప్పలు ఉండటంతో దుర్వాసనను భరించలేక పోతున్నారు. ఘాన్సీబజార్ నుంచి హైకోర్టుకు వెళ్లే రోడ్డులో చెత్త కుప్పలు నిల్వ ఉన్నందున స్థానిక వాసులు తమ ఇళ్ల తలుపులు తీయటానికి సందేహిస్తున్నారు. చెత్త కుప్పలు వల్ల దోమలు వ్యాపించటంతో ప్రజలు రోగాల బారిన పడుతున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు వెంటనే స్పందించి ఘాన్సీబజార్ రహదారిలో పారిశుధ్య పనులు సక్రమంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

## సిఎం కప్ 2023 సందర్భంగా జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో క్రీడా పోటీలు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మే 12, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు సిఎం కప్ 2023 పేరుతో మండల,జిల్లా,రాష్ట్ర స్థాయిలో క్రీడలు నిర్వహించటం జరుగుతుందని మేడ్చల్ జిల్లా కలెక్టర్ అమోయ్‌కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం క్రీడా పోటీల విషయాన్ని తెలియజేశారు. మండల స్థాయిలో ఈ నెల 15నుంచి 17వరకు జరుగనున్నట్లు క్రీడలు అథ్లెటిక్ (మహిళలు-పురుషులు), ఫుట్‌బాల్ (పురుషులు), కబడ్డీ (మహిళలు-పురుషులు), ఖోఖో (మహిళలు-పురుషులు), వాలీబాల్ (మహిళలు-పురుషులు) మండల కమిటీ ఆధ్వర్యంలో పోటీలు జరుగనున్నట్లు, విజేతలకు మెరిట్ సర్టిఫికెట్ అందజేస్తారని అన్నారు. 15నుంచి 36సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న వారు మహిళలు,పురుషులు పాల్గొనటానికి అర్హులని అన్నారు. మండల స్థాయి క్రీడా పోటీల నిర్వాహణకు ప్రభుత్వం ప్రతి మండలానికి 15వేల రూపాయలు కేటాయించినట్లు ఆయన తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులను 18వ తేదీన సాయంత్రం 5గంటలలోపు జిల్లా యువజన,క్రీడల అధికారి కార్యాలయంకు వివరాలను సమర్పించాలని ఆయన సూచించారు. మండల స్థాయి కమిటీలో ఎంపిపి చైర్మన్‌గా, జడ్పీటిసి సభ్యులుగా, ఎంపిడిఓ కన్వీనర్‌గా తహసీల్దార్, ఎంఇఓ, హెడ్‌మాస్టర్, సబ్ ఇన్స్‌పెక్టర్ పోలీస్, మున్సిపల్ కమిషనర్, ఫిజికల్ డైరెక్టర్, పిఇటి సభ్యులుగా ఉంటారని ఆయన వివరించారు. ఆసక్తి గల యువ క్రీడాకారులు క్రీడల్లో పాల్గొనాలని కలెక్టర్ అమోయ్‌కుమార్ కోరారు. మండల, జిల్లా స్థాయిలో పాల్గొనే క్రీడాకారులు వయసు ధృవీకరణ పత్రం 10వతరగతి మెమో లేదా ఆధార్‌కార్డును తప్పనిసరిగా సంబంధిత అధికారులకు చూపించాల్సి ఉంటుందని మేడ్చల్ జిల్లా యువజన,క్రీడల అధికారి సూచించారు.

## నేత్రపర్వంగా శ్రీ పుష్పయాగం

చిక్కడపల్లి, మే 12 ప్రభాతవార్త: చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వరస్వామి వారి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి శ్రీ పుష్పయాగం మహోత్సవం నేత్రపర్వంగా సాగింది. పాంఛరాత్రాగ శాస్త్రోక్తంగా ఉత్సవాలను ఆలయం వ్యవస్థాపక వంశీయులు స్వర్గీయ గుడిదేవుని రాజేంద్రనాథ్‌గౌడ్ కుమారుడు, ఆలయం వంశీకులు గుడిదేవుని శ్రీనాథ్‌గౌడ్, ఈవో కె.రామాంజనేయుల ఆధ్వర్యంలో విష్వక్సేన పూజ, రక్షాబంధనము, అంకురార్పణ, అగ్ని ప్రతిష్ట, మహానివేదన, మంత్రపుష్పం వంటి కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం పతాధివాసము, హవనము, భేరిపూజ, దేవతాహ్వానము, హవనము, బలిహారణము కార్యక్రమాలను నిర్వహిం చారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని ఆలయంలో లలిత సహస్ర, విష్ణుసహస్ర నామ పారాయణాలను నిర్వహించారు. బ్రహ్మోత్సవాల ను పురస్కరించుకుని ఆలయం వెలుపల సాంస్కృతిక కార్యక్రమాలు,లలిత సహస్ర, విష్ణుసహస్రనామ పారాయణాలు నిర్వహించారు. 13న ఘటాభిషేక కార్యక్రమాన్ని 81 కలశాలతో జరుగుతుంది. ఈ సందర్భంగా స్వామివారి వెండిపూత ఘటాభిషేక అష్టలక్ష్మి కలశాలను ఇవ్వడం జరుగుతుంది. అదే రోజు రాత్రి స్వామివారి శృంగార డోలోత్సవం అనంతరం వేదపండితులకు సన్మాన కార్యక్రమం ఉంటుంది.

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన
నిట్ నెం.04/ZCTO/CRZ/GHMC/2023-24, తేదీ: 12.05.2023, పని స్వభావం: 2023-2024 సంవత్సరానికి GHMC చార్మినార్ జోన్ యొక్క GHMC వాహనాలకు వివిధ రకాల లూబ్రికెంట్‌ల సేకరణ, అంచనా ధర (రూ.లక్షలలో) 7.46, బిడ్స్ స్వీకరణకు ప్రారంభ/చివరి తేదీలు, సమయం: డౌన్‌లోడ్ ప్రారంభ తేదీ: 15.05.2023 ఉ.11.00 గం. వద్ద, చివరి తేదీ: 18.05.2023 ఉ.11.00. అధికారి పేరు, చిరునామా, సెల్ నెం. శ్రీమతి ఎమ్.వి. రాధిక, ZCTO, CRZ, GHMC హైదరాబాద్, ఫోన్ నెం.8008102048. తదుపరి వివరాలు ఇ-ప్రొక్యూర్‌మెంట్ @www.tender.eprocurement.gov.in వద్ద చూడవచ్చును. గమనిక: టెండరు ప్రకటన యొక్క తేదీ తర్వాత 1% బయానా పొందవచ్చును.
DIPR.No.1642-PP/CL/Advt/1/2023-24, తేదీ: 12.05.2023 సం/- ZCTO, CRZ, GHMC

తెలంగాణ ప్రభుత్వం
హైదరాబాద్ మహానగర పాలక సంస్థ
GHMC
నిట్ నం.07/EE/GHMC/DIV-21/2023-24 (ఐటమ్ నెం.1 నుండి 4) తేదీ: 10.05.2023
పనిపేరు: సివిల్ పనులు. అంచనా ధర (రూ.లక్షల్లో) : 56.35. బిడ్స్ స్వీకరణకు ప్రారంభ చివరి తేదీ మరియు సమయం : 12.05.2023 ఉ.11.00గం. 15.05.2023 ఉ.11.00గం. అధికారి పేరు మరియు చిరునామా సెల్ నెం.: శ్రీమతి సి.శ్రీకాంతి, EE, డివిజన్-21, ఫోన్ నెం. 040-23033163.
సం/- ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, చందానగర్ డివిజన్-21, SLP జోన్: GHMC.
DIPR.No.1610-PP/CL/Advt/1/2023-24 తేదీ: 12.05.2023

**PUBLIC NOTICE**
The General public are hereby informed that my client **D. Haribabu** has lost an Original Share Certificate of his father named Sri D. Seetharamaiah, R/o. 8-3-224/ 9/21, H-61, Madhura nagar, Hyderabad, Telangana Pertaining to GRANULES INDIA LIMITED, Folio No. GIL002069, Certificate No. 121713, No. Shares 2000, Distinctive No from 204249541 to 204251540, was lost while travelling in bus from Miyapur to Sanjeeva Reddy Nagar and going to lodge a police complaint at Sanjeeva Reddy Nagar Police station, If any body found that documents (Certificates) the same may be handed over to the undersigned, the founder may be suitably rewarded.
**G. SREENIVAS RAO**
**Advocate**
**Hon"Member**
Dist Consumer forum,
Medak at Sangareddy.
**Cell No.9885472043**

# మాసాబ్‌చెరువు కబ్జాకు పాల్పడుతున్న వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి : చైర్‌పర్సన్ అనురాధ

సాగర్ హైవే రోడ్డు ఆనుకుని ఉన్న మాసాబ్‌చెరువును మట్టితో నింపుతుంటే ఇరిగేషన్ అధికారులు, ఆర్‌డిఓ, ఎమ్మార్వో ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఏమి చేస్తున్నారని, ప్రభుత్వ ఆస్తులను కాపాడాల్సిన కనీస భాద్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి చెరువులో పోసిన మట్టిని ఎత్తివేయాలని, మట్టి పోసిన వారిపై ల్యాండ్ గ్రామింగ్ కేసులు పెట్టి అరెస్టు చేయాలని, కబ్జాకోరులకు పర్మిషన్ ఇచ్చిన అధికారులను సస్పెండ్ చేసి వారిని జైలుకు పంపాలన్నారు. లేదంటే అఖిలపక్ష నాయకులు చెరువును కాపాడేంతవరకు నిద్రపోమని హెచ్చరించారు.



మాసాబ్ చెరువును కాపాడాలని జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిక్ జైన్‌కు వినతి పత్రం అందజేస్తున్న చైర్‌పర్సన్ అనురాధ రాంరెడ్డి, అఖిలపక్ష నాయకులు

**తుర్కయంజాల్, మే 12 ప్రభాతవార్త:** మాసాబ్ చెరువు ఎఫ్‌టిఎల్ లోపల మట్టి పోసిన కబ్జాదారులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, పోసిన మట్టిని ఎత్తివేసి, మాసాబ్ చెరువును వెంటనే శాటిలైట్ సర్వే చేసి ఎఫ్‌టిఎల్ హద్దు రాళ్ల ఏర్పాటు చేయాలని తుర్కయంజాల్ మున్సిపాలిటీ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రామ్‌రెడ్డి అఖిలపక్ష నాయకులతో కలసి రంగారెడ్డి జిల్లా అదనపు కలెక్టర్ ప్రతిక్‌జైన్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. వెంటనే స్పందించిన అదనపు కలెక్టర్ ప్రతీక్‌జైన్ మాసబ్ చెరువును పూర్తిగా పరిశీలించి కఠిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. మాసబ్ చెరువు పూడ్చివేతను వెంటనే ఆపివేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. వారం రోజుల్లో సమగ్ర నివేదికను పరిశీలించి చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం చైర్ పర్సన్ అనురాధ రామిరెడ్డి మాట్లాడుతూ సర్వే నెంబర్ 205లో విస్తరించి ఉన్న చెరువులో అక్రమణదారులు రాత్రి పగలు లారీలతో మట్టి తెచ్చి పూడ్చి వేస్తున్నారని వెంటనే చెరువులో పోసిన మట్టిని తీసివేయాలని డిమాండ్ చేశారు. దాదాపు 506 ఎకరాల స్థలంలో విస్తరించి ఉన్న మాసాబ్ చెరువును ఎఫ్‌టిఎల్ బఫర్ జోన్‌లు ఏర్పాటు చేయాలని కోరారు. రియల్టర్లు వందల కోట్ల రూపాయలు విలువకలిగిన చెరువుల్లో 5,7 పిట్ల నీళ్ళు ఉండగానే లారీలతో బయటనుంచి మట్టి తీసుకొచ్చి చెరువులో ఎలా నింపుతారని ప్రశ్నించారు. సాగర్ హైవే రోడ్డు ప్రక్కనే ఉన్న చెరువును మట్టితో నింపుతుంటే ఇరిగేషన్ అధికారులు, ఆర్‌డిఓ, ఎమ్మార్వో ఎటువంటి చర్యలు తీసుకోకుండా ఏమిచేస్తున్నారని ప్రశ్నించారు. ప్రభుత్వఆస్తులను కాపాడల్సిన కనీస భాద్యత లేదా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని అధికారులను ప్రజాప్రతినిధులు ప్రశ్నించారు. రియల్టర్లు పట్టణీకరణ, పరిశ్రమలు పేరుతో పెద్ద ఎత్తున కబ్జాలు చేస్తున్నారని అధికారులు మాత్రం నిమ్మకు నిరెత్తినట్లుగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. అధికారులు వెంటనే స్పందించి మాసాభ్ చెరువులో పోసిన మట్టిని ఎత్తివేయాలని, మట్టి పోసిన వారిపై ల్యాండ్ గ్రామింగ్ కేసులు పెట్టి అరెస్టు చేయాలని ఎవరయితే అధికారులు భూ కబ్జాకోరులకు పర్మిషన్ ఇచ్చారో వారిని వెంటనే సస్పెండ్ చేసి వారిని జైలుకు పంపాలన్నారు. లేదంటే అఖిలపక్ష నాయకులు చెరువును కాపాడేంతవరకు నిద్రపోమని హెచ్చరించారు.

మాసాభ్ చెరువు ఎఫ్‌టిఎల్ పరిధి లోపల మట్టి పోయడాన్ని వ్యతిరేకిస్తూ తుర్కయాంజాల్ మున్సి పాలిటీ అఖిలపక్ష నాయకులు, కౌన్సిలర్లతో కలిసి మాసబ్‌చెరువును సందర్శించారు. చర్యలు తీసుకోకపోతే అఖిలపక్ష నాయకులతో కలిసి పెద్ద ఎత్తున సాగర్ రహదారిపై ధర్నా నిర్వ హిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి వనపర్తి జిల్లా ఇన్చార్జి బోస్‌పల్లి ప్రతాప్, టిపిసిసి సభ్యులు కాకుమాను సునీల్, మున్సిపాలిటీ బిఆర్ఎస్ ఫ్లోర్ లీడర్ రామావత్ కళ్యాణ్‌నాయక్, కాంగ్రెస్ ఫ్లోర్ లీడర్ కోసికే ఐలయ్య, టి.సత్యనారాయణ, నాయకులు కొండ్రు పురుషోత్తం, కుంట గోపాల్‌రెడ్డి, మర్రి మహేందర్‌రెడ్డి, పుల్లగూర విజయ నంద్‌రెడ్డి, రొక్కం చంద్రశేఖర్‌రెడ్డి, డి.కిషన్, మధవరెడ్డి, కొల్లూరు భాస్కర్, మల్లెల దేవేందర్, అఖిలపక్ష నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## కమిషనర్ గారు మాకు న్యాయం చేయండి : కెసిఆర్ కూరగాయల మార్కెట్ ప్లాట్ల బాధితులు

**జవహర్‌నగర్, మే 12 ప్రభాతవార్త :** కమిషనర్ గారు తమకు న్యాయం చేయాలంటూ కేసీఆర్ కూరగాయల మార్కెట్ ప్లాట్ల బాధితులు వేడుకున్నారు. ఈ మేరకు గురువారం జవహర్‌నగర్ మున్సిపల్‌కార్పొరేషన్ కమిషనర్ జి. రామలింగమును కలిసి తమ సమస్యను విన్నవించి వినతిపత్రం అందజేశారు. అనంతరం బాధితులు మాట్లాడుతూ జవహర్‌నగర్‌లోని సర్వే నంబర్లు 613, 614లో గత 12సంవత్సరాల క్రితం 60మందిని తార్లు కొనుగోలు చేశామని, ఆ స్థలంలో ఇళ్ల నిర్మాణం చేసుకోగా అప్పటి మేడ్చల్ మార్కెట్ కమిటీ చైర్మన్ సునీత లక్ష్మి ఏకపక్షంగా వ్యవహరించి, ఎలాంటి ప్రొసీడింగ్ ఆర్డర్, ప్రభుత్వాన్ని బంధనలు లేకుండానే తమ ఇళ్లను కూల్చివేసి ప్రభుత్వ నిబంధనలు విస్మరించి మార్కెట్ నిర్మాణం చేపట్టినట్లు బాధితులు కమిషనర్ వివరించారు. ఈ విషయమై న్యాయపక్షంగా పోరాడుతూనే మంత్రి మల్లారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా సానుకూలంగా స్పందించి ప్లాట్ల బాధితుల సమస్యను అర్థం చేసుకొని న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. అందులో భాగంగానే ప్రధాన రహదారిని ఆనుకొని ప్లాట్ల బాధితులు షట్టర్లు నిర్మించుకోవాలని సూచించినట్లు తెలిపారు. మార్కెట్ స్థలంపై కోర్టు ఆర్డర్ ఉన్న నిబంధనలు తుంగలో తొక్కి మార్కెట్ కమిటీ చైర్మన్ సునీత లక్ష్మీ తో పాటు కొందరు వ్యక్తులు ఇటీవల అక్రమంగా కంచ నిర్మాణం చేసినట్లు బాధితులు తెలిపారు. ఈ విషయమై ప్రశ్నిస్తే మాపై అక్రమంగా కేసులు బనాయిస్తూ మమ్ములను ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. అక్రమంగా ఏర్పాటుచేసిన కంచెను తొలగించి తమకు న్యాయం చేయాలని కమిషనర్‌ను వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పరశురాములు, రమేష్, రవి, నరసింహ యాదవ్, వెంకన్న, ఎస్ బి చారి, పాపిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్‌హిల్స్‌కాలనీ శ్రీవెంకటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవంలో దేప పూజలు



భాస్కర్‌రెడ్డిని సన్మానిస్తున్న నిర్వాహకులు

**ఎల్.బి.నగర్, మే 12 ప్రభాతవార్త :** ఆర్కేపురం డివిజన్ గ్రీన్‌హిల్స్ కాలనీలో నిర్వహించిన శ్రీవెంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్‌రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలుక ఉపేందర్‌రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వాహకులు భాస్కర్‌రెడ్డి, ఉపేందర్‌రెడ్డిలను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో నిర్వాహకులు పెద్ది శమ్మోహన్‌గుప్త, మిడిదిడ్డి చంద్రశేఖర్‌గుప్త, రాష్ట్ర ఎస్సీ సెల్ కన్వీనర్ బండి మధుసూదన్‌రావు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మాలే శ్రీమన్నారాయణ, కల్యాణ్‌యాదవ్, శ్రీకాంత్‌రెడ్డి, విప్లవరెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రణాళిబద్ధంగా అభివృద్ధి పనులు



రోడ్డు నిర్మాణ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ సాలం షాహిద్ తదితరులు

**మలక్‌పేట, మే 12 ప్రభాతవార్త:** చావుని డివిజన్‌లో ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు డివిజన్ కార్పొరేటర్ సాలం షాహిద్ పేర్కొన్నారు. డివిజన్‌లోని బాగే జాహరాలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలను పాటించాలని అధికారులకు సూచించారు. వేగవంతంగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ప్రజలకు ఎళ్లవేళలా అందుబాటులో ఉండి వారి సంక్షేమంకోసం కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి కనకదుర్గ దేవాలయం ధర్మకర్తల సత్కారం



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని సన్మానిస్తున్న జ్యోతి

**ఎల్.బి.నగర్, మే 12 ప్రభాతవార్త :** దిల్‌సుఖ్‌నగర్‌లో కొలువైన శ్రీ కనక దుర్గ దేవి అమ్మవారి దేవాలయానికి ధర్మకర్తగా అవకాశం ఇచ్చినందుకు భారాస సీనియర్ నాయకురాలు బోడేపూడి జ్యోతి ఎల్బినగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుదీర్‌రెడ్డికి అభినందనలు తెలియజేశారు. శ్రీకనకదుర్గ దేవాలయ ధర్మకర్తగా బిఆర్ఎస్ సీనియర్ నాయకురాలు జ్యోతికి అవకాశం కల్పించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ఎల్బీనగర్ ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డిని కలిసిన జ్యోతి ఆయనను శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చైతన్యపురి డివిజన్ బిఆర్ఎస్ నాయకుడు సొంటి చంద్రశేఖర్‌రెడ్డీ, శిల్పా, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## సిబిఎస్ఇ బోర్డు పరీక్షల్లో సత్తా చాటిన నాదర్‌గుల్ ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు

**సరూర్‌నగర్, మే 12 ప్రభాతవార్త:** నాదర్‌గుల్‌లోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు 2022-23 విద్యా సంవత్సరానికి సంబంధించిన సిబిఎస్ఇ బోర్డు పరీక్షల్లో విజయ దుందుభి మ్రోగించారు. శుక్రవారం వెలువడిన ఫలితాల్లో ఈ పాఠశాలకు చెందిన విద్యార్థులు నూటికి నూరు శాతం పాసయ్యారు. వీరిలో కొందరు విద్యార్థులు పలు సబ్జెక్టులలో వందకు వంద శాతం మార్కులు సాధించారు. పరీక్షలు రాసిన పాఠశాలకు చెందిన టెన్త్ విద్యార్థుల్లో సురవరం ప్రణయ్‌రెడ్డి 99 శాతం, కొయ్యడ శ్రీజ, శ్లోక్ కుమార్ సింగ్‌లు 98 శాతం, బోయపల్లి శ్రీభవ్య 97.5, అనన్య మోడి, సుంకసరి మహాలక్ష్మి 97 శాతం, పంగ పూజిత 96.5 శాతం, వర్ధిని శర్మ ఎం.హరివిఘ్నేశ్ బుసిరెడ్డి అక్షయ్‌రెడ్డి, ఆదిత్య హరి 96 శాతం, అకెళ్ళ సాయి శ్రియ, మాదిరెడ్డి శ్రీహర్షిణి, రాళ్ళబండి కుమార శివ వెంకట విష్ణువర్ధన్, రామరాజు ఫణి మనోజ్ఞ, నిధి డి నాయక్, ఆర్యన్ విష్ణురావు 95 శాతం మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ టి.పద్మజ్యోతి తెలిపారు. 13 మంది విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో 10 సిజిపిఎ పాయింట్లు సాధించారని ఆమె వెల్లడించారు. కాగా అత్యుత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ఛైర్మన్ కొమురయ్య, ప్రిన్సిపాల్ పద్మజ్యోతిలు అభినందించారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించకుంటే చర్యలకు సిఫారసు చేస్తా : కొప్పుల



సీసీరోడ్డు పనులను పర్యవేక్షిస్తున్న కార్పొరేటర్ నర్సింహారెడ్డి తదితరులు

**హయత్‌నగర్, మే 12 ప్రభాతవార్త:** అభివృద్ధి పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించని పక్షంలో చర్యలకు సిఫారసు చేస్తానని జీహెచ్ఎంసీ డిప్యూటీ ఫ్లోర్‌లీడర్, మన్సూరాబాద్ కార్పొరేటర్ కొప్పుల నర్సింహారెడ్డి అన్నారు. డివిజన్‌పరిధి హయత్‌నగర్ ప్రాంతంలోని పవనగిరి కాలనీ ఫేజ్-3లో 27 లక్షల రూపాయలతో ఏర్పాటు చేస్తున్న సీసీ రోడ్డు పనులను ఆయన శుక్రవారం స్థానిక కాలనీ ప్రతినిధులతో కలిసి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాలనీలో సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరించుకుంటూ వస్తున్నామన్నారు. మిలిగిన సమస్యలను సైతం త్వరలోనే పరిష్కరిస్తామన్నారు. కాంట్రాక్టర్లు పనులలో నాణ్యత విస్మరిస్తే ఊరుకునేది లేదన్నారు. నాణ్యతపై అనుమానాలుంటే వెంటనే కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు తనకు తెలియపరచాలని సూచించారు. కార్యక్రమంలో కాలనీ ప్రతినిధులు హరినాథ్, ప్రభాకర్‌రెడ్డి, నరసింహుడు, శ్రీనివాస్‌రెడ్డి, పివిరావు, సికిందర్‌రెడ్డి, బీష్మాచారి, నాయకులు పారందసాయి పాల్గొన్నారు.

## ట్రాఫిక్ ఇబ్బందులు తొలగించేందుకు చర్యలు : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



సమస్యలు పరిశీలిస్తున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

**ఎల్.బి.నగర్, మే 12 ప్రభాతవార్త :** మెట్రోస్టేషన్ పరిసరప్రాంతాలలో ట్రాఫిక్ ఇబ్బందులు అధిగమించేందుకు అవసరమైన చర్యలు చేపడతామని ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి పేర్కొన్నారు. ఎల్బీనగర్ మెట్రోస్టేషన్, చైతన్యపురి కళ్యాణ్ జువెలర్స్ ప్రాంతాల్లో మెట్రో అధికారులు, పోలీసు అధికారులతో కలిసి ట్రాఫిక్ సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎల్బీనగర్ నుంచి నాగోల్ వెళ్లే రహదారిలో ప్లైఓవర్ దగ్గర ఎడమవైపు(మసీదుగల్లీ) వెళ్లే ప్రాంతం చాలా ఇరుకుగా ఉండటం వల్ల ట్రాఫిక్ అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. అక్కడ ఉన్న ఫుట్‌పాత్‌ను కొంత భాగం తొలగిస్తే ట్రాఫిక్ ఇబ్బందులు అధిగమించవచ్చన్నారు. చైతన్యపురి కళ్యాణ్‌జువెలర్స్ పక్క సందులో మెట్రో రైలు ఎక్కడానికి కోసం వచ్చే ప్రయాణికులు అడ్డదిడ్డంగా కాలనీలో వాహనాలు పార్క్ చేయడంవల్ల కాలనివాసులకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని, పక్కనే ఉన్న గల్లీలో పార్కింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ బాలక్రిష్ణ, చీఫ్‌ఇంజినీర్ సాయప్పరెడ్డి, ట్రాఫిక్ ఏసీపీ హరిక్రిష్ణ, మాజీ కార్పొరేటర్ భవాని ప్రవీణ్‌కుమార్, నాయకులు శ్రీశైలంయాదవ్, ఆడాల రమేష్, తులసి శ్రీనివాస్, ముద్ద కళ్యాణ్, వరప్రసాద్‌రెడ్డి, ప్రతిక్ తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ



భీమా పరిహార చెక్కును అందిస్తున్న దండెం రాంరెడ్డి

**హయత్‌నగర్, మే 12 ప్రభాతవార్త:** కార్యకర్తల సంక్షేమమే ద్యేయంగా కాంగ్రెస్ పార్టీ నాయకత్వం పనిచేస్తోందని టీపీసీసీ రాష్ట్రనాయకులు దండెం రాంరెడ్డి. పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ 7వవార్డు కౌన్సిలర్ దండెం కృష్ణారెడ్డి అన్నారు. పెద్దఅంబర్‌పేటకు చెందిన కాంగ్రెస్‌పార్టీ కార్యకర్త పలివెల రాజు గతేడాది మేనెలలో ప్రమాదవశాత్తు దుర్మరణం చెందాడు. అతనికి కాంగ్రెస్ పార్టీ డిజిటల్ సభ్యత్వం ఉన్నందున రాజీవ్‌గాంధీ ప్రమాధబీమా నుంచి అతని కుటుంబసభ్యులకు 2లక్షల రూపాయల పరిహారం మంజూరయ్యాయి. పీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి ఆదేశాల మేరకు శుక్రవారం సదరు పరహార చెక్కున రాజు భార్య లావణ్యకు దండెం రాంరెడ్డి అందించారు. ఈ సందర్భంగా రాంరెడ్డి మాట్లాడుతూ... కార్యకర్తలకు కాంగ్రెస్ పార్టీ ఎల్లవేలలా అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో నాయకులు సౌండ్ శ్రీను, కందుకూరి మల్లారెడ్డి, సువర్ణ, రాంబాబు, మధు, రాజేష్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## ప్రణాళికబద్ధంగా అభివృద్ధి పనులు : పవన్

**ఎల్.బి.నగర్, మే 12 ప్రభాతవార్త :** ప్రణాళిక బద్ధంగా అభివృద్ధి పనులు చేపడుతామని డివిజన్ కార్పొరేటర్ పవన్‌కుమార్ పేర్కొన్నారు. కొత్తపేట డివిజన్ రాజీవ్‌గాంధీనగర్ ఫేస్ 1,2లో శుక్రవారం కార్పొరేటర్ పర్యటించి సమస్యలను పరిశీలించారు. జిహెచ్ఎంసి ఆధ్వర్యంలో ఇంటెన్సివ్ శానిటేషన్, ఇంట్రాక్షన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కాలనీలలో ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోడ్డు, డ్రైనేజ్ శానిటైజేషన్ తదితర సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత అధికారులు ఆయా సమస్యను వివరించగా సమస్యలను పరిష్కరించే విధముగా చర్యలు తీసుకుంటామని కార్పొరేటర్ అన్నారు, ఈ కార్యక్రమంలో ఏఇ మాతృ నాయక్, కాలనీ అధ్యక్షులు బిక్షపతి, యాసిన్, కిషన్, సైదులు, శ్రీకాంత్, రవి, వాటర్‌వర్క్స్ అధికారులు సత్యనారాయణ, అఖిల్, తదితరులు పాల్గొన్నారు.

## చైతన్యపురి చౌరస్తాలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం



రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేస్తున్న జిన్నారం విట్టల్‌రెడ్డి తదితరులు

**ఎల్.బి.నగర్, మే 12 ప్రభాతవార్త :** మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన రేవంత్‌రెడ్డి నాలుక దగ్గర పెట్టుకోవాలని చైతన్యపురి డివిజన్ కార్పొరేటర్ జిన్నారం విట్టల్‌రెడ్డి హెచ్చరించారు. మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్‌పై టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ శుక్రవారం చైతన్యపురి డివిజన్ చౌరస్తాలో జిన్నారం విఠల్‌రెడ్డి ఆధ్వర్యంలో రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జిన్నారం మాట్లాడుతూ తలసానిని విమర్శించిన వారికి తగినబుద్ధి చెప్పేవరకు ఊరుకునేది లేదన్నారు. యాదవులపై అసభ్య పదజాలంతో దూషించినందుకు తక్షణమే బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. ఓటుకు నోటు కేసులో రేవంత్‌రెడ్డి జైలుకు వెళ్లిన విషయం గుర్తు చేసుకోవాలని, వెంటనే మంత్రికి ప్రజల మధ్య క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు త్రివేది, గండి సన్నీయాదవ్, పవన్, రమణరెడ్డి, వీరన్నయాదవ్, అనిత, సరిత, నరహరి, అంజయ్య, కోటి, శ్రీకాంత్, టింకు, రమేష్, సలీం పాల్గొన్నారు.

## రాజరాజేశ్వరి కోలాటం బృందం వారికి ఆర్థిక సహాయం : ఎమ్మెల్యే మైనంపల్లి

**మల్కాజిగిరి మే 12 ప్రభాతవార్త:** మౌలాలి డివిజన్ గాయత్రినగర్‌లోని గాయత్రి మాత సాయిబాబా టెంపుల్‌లో రాజరాజేశ్వరి కోలాటం బృందం వారికీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు వారికి ఇచ్చిన హామీ మేరకు శుక్రవారం 50 వేల రూపాయలను మల్కాజిగిరి అధికార ప్రతినిధి జిఎన్‌వి సతీష్‌కుమార్ రాజరాజేశ్వరి కోలాటబృందం సభ్యులు సుభాషిని, అన్నపూర్ణ, యశోద, మాధవి, శోభ, మీనాక్షి, గాయత్రిలకు అందజేసారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు సత్తయ్య, లోహిత్‌రెడ్డి, భాగ్యానందరావు, చుంకు శ్రీనివాస్, రాజేందర్‌రావు, సంతోష్ రాందాస్, ఆదినారాయణ, జోగు శ్రీనివాస్, పార్థసారథి, కన్న,మంద భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు బడంగ్‌పేట్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థుల ఎంపిక



రాష్ట్ర స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపికైన బడంగ్‌పేట్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు

**సరూర్‌నగర్, మే 12 ప్రభాతవార్త:** బాలాపూర్ మండలంలోని బడంగ్‌పేట్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు క్రికెట్‌లో తమ ప్రతిభతో రాణించి రాష్ట్ర స్థాయి ఓపెన్ క్రికెట్ పోటీలకు ఎంపికయ్యారు. ఈ నెల 8న జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలోని తిక్క వీరేశ్వర స్వామి ఆలయం మైదానంలో ప్రారంభమైన ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్‌కు పాఠశాల తరపున ఎంపిక చేసిన భరత్, మనోజ్, నవీన్, చరణ్, సాయి జగన్, బబ్లూ, సూర్య, నిఖిల్, రాకేష్, కార్తీక్, వెంకట్, వరుణ్, ఈశ్వర్, సురేష్, వెంకట సాయి, యశ్వంత్‌లు చక్కగా రాణించి రాష్ట్ర స్థాయిలో జరిగే ఓపెన్ క్రికెట్ టోర్నమెంట్‌కు ఎంపికయ్యారు. అయితే గద్వాలలో జరిగే ముగింపు కార్యక్రమంలో రాష్ట్ర బిఎస్‌పి అధ్యక్షుడు, మాజీ ఐపిఎస్ ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ చేతుల మీదుగా వీరు బహుమతులను అందుకోనున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కోరని అర్జున్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేసి వారిని అభినందించారు. రాష్ట్ర క్రికెట్ పోటీలకు బడంగ్‌పేట్ జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు ఎంపికైనందున ప్రధానోపాధ్యాయుడు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వివిధ పాఠశాలల తరపున హాజరైన సుమారు 87 జట్లలో బడంగ్‌పేట్ విద్యార్థులు మొదటి రౌండ్‌లోనే గెలుపొందారని తెలిపారు. రాష్ట్ర స్థాయిలో పోటీలకు ఎంపికైన వారికి క్రీడా దుస్తులను పంపిణీ చేయడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయిలో సైతం సత్తా చాటి జాతీయ స్థాయి ఓపెన్ క్రికెట్ పోటీలకు తమ విద్యార్థులు ఎంపికవుతారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## కేసీఆర్ ప్రధాని కావాలని కాశీ దర్శనం

**ఎల్.బి.నగర్, మే 12 ప్రభాతవార్త :** ముఖ్యమంత్రి కేసీఆర్ భారతదేశానికి ప్రధానమంత్రి కావాలని రాష్ట్ర పర్యాటక శాఖ అభివృద్ధి మాజీ చైర్మన్, ఐవిఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్‌గుప్తా కాశీ విశ్వనాదుడుని కుటుంబ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉప్పల దంపతులు కాశీ దేవాలయంలో శివలింగానికి అభిషేకం, అర్చన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సంక్షేమంలో, అభివృద్ధిలో దేశంలోనే నెంబర్‌వన్ రాష్ట్రంగా కెసిఆర్ తీర్చిదిద్దారని తెలిపారు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ మూడవ సారి భారీ మెజారిటీతో గెలిచి హ్యాట్రిక్ సాదించాలని, కేసీఆర్ దేశ ప్రధాని కావాలని ప్రజలు కోరుతున్నారని తెలిపారు. దేశంలో ఎక్కడాలేని విధంగా రైతుబంధు, దళితబంధు, రైతుబీమా, కల్యాణలక్ష్మి, షాదీముబారక్, కేసీఆర్ కిట్, బీసీలు, ఎస్సీలు, ఎస్టీల కోసం సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి అన్ని వర్గాలకు సమాన న్యాయం చేస్తున్నారని అన్నారు. దేశంలో రైతుల, బీదల బాధలు తెలిసిన ఒకే నాయకుడు కేసీఆర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప్పల సతీమణి ఇంటర్నేషనల్ వైశ్య ఫెడరేషన్ తెలంగాణ మహిళా విభాగం ప్రథమ మహిళ ఉప్పల స్వప్న, కుమారులు ఉప్పల సాయికిరణ్, సాయితేజ, ఐవిఎఫ్ రాష్ట్ర జనరల్‌సెక్రటరీ పబ్బ చంద్రశేఖర్, పబ్బ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

## పది ఫలితాల్లో కేంబ్రిడ్జి విద్యార్థుల సత్తా



ప్రతిభను కనబర్చిన విద్యార్థులను అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ఝాన్సి

**సైదాబాద్, మే 12 ప్రభాతవార్త:** సైదాబాద్ డివిజన్ కరణ్‌బాగ్‌లోని కేంబ్రిడ్జి ఉన్నత పాఠశాల విద్యార్థులు పదవ తరగతి ఫలితాల్లో తమ సత్తాను చాటారు. పరీక్షకు హాజరైన మొత్తం 47 మంది విద్యార్థులు ఉత్తీర్ణులై వంద శాతం ఫలితాలు సాధించారు. ఫలితాల్లో 10 జిపిఎ సాధించిన సాయి వైష్ణవి, శ్రీవాణి, తరుణ్ శేషు స్వామి, ప్రసూన కుమార్‌లను గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కె.ఝాన్సీ అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ విద్యార్థులకు బోధనచేయడంలో క్రమశిక్షణ సమయపాలనే ముఖ్యమన్నారు. విద్యార్థులపై ఎక్కువ ఒత్తిడి లేకుండా సులువైన పద్ధతిలో బోధన చేయడంవల్లే విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించగలుగుతున్నారని తెలిపారు. కష్టపడి చదివిన విద్యార్థులు, వాళ్లను ప్రోత్సహించిన తల్లిదండ్రులను, విద్యార్థుల భవిష్యత్తు తీర్చిదిద్దడం కోసం నేర్పుగా వ్యవహరించిన ఉపాధ్యాయులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా పండుగల నరేష్

**హయత్‌నగర్, మే 12 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీ యువజన విభాగం అధ్యక్షుడిగా పండుగల నరేష్‌ను నియమించారు. ఈమేరకు పార్టీ సీనియర్ నాయకులు, సీఎల్పీ బట్టివిక్రమార్క ఆయనకు నియామక పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా నరేష్ మాట్లాడుతూ... తన నియామకానికి సహకరించిన టీపీసీసీ ఉపాధ్యక్షుడు మల్‌రెడ్డి రంగారెడ్డి, పార్టీ మున్సిపాలిటీ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి జైపాల్‌రెడ్డి, కౌన్సిలర్ పండుగల జయశ్రీరాజులకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో పార్టీ యువజన విభాగాన్ని బలోపేతం చేయడంతో పాటు ప్రభుత్వ ప్రజావ్యతిరేక నిర్ణయాలపై పోరాటం చేస్తానని రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి కృషి చేస్తానన్నారు.

## రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంది : లక్ష్మారెడ్డి



కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న వంగేటి లక్ష్మారెడ్డి తదితరులు

**తుర్కయంజాల్, మే 12 ప్రభాతవార్త:** రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రబుత్వం కొనుగోలు చేస్తుందని రంగారెడ్డి జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షులు వంగేటి లక్ష్మారెడ్డి అన్నారు. శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి తొర్రుర్‌లో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అయన ముఖ్య అతిధిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రబుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. సిఎం కెసిఆర్ సారథ్యంలో ధాన్యం కొనుగోలు జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో రైతులకు సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మా సత్తయ్య, రైతు సేవా సహకార సంఘం వైస్ చైర్మన్ రాం రెడ్డి, డైరెక్టర్లు సామ సంజీవరెడ్డి, కృష్ణరెడ్డి, యాదగిరి, అబ్దుల్లాపూర్ మెట్ రైతుబంధు కోఆర్డినేటర్ కందల బలదేవరెడ్డి, బీఆర్ఎస్ పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షుడు వేముల అమరేందర్ రెడ్డి, నాయకులు సంపతీశ్వర్ రెడ్డి, శ్రీనివాస్, అయ్యప్ప రెడ్డి, ఏఓ కవిత తదితరులు పాల్గొన్నారు.